

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE


సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 204 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 20, జూన్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# కష్టజీవుల సొమ్ము కాజేస్తున్నారు



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, ఛైర్మన్

విలువలు సంపుకొని బతకాలంటే ఆమాత్రం తెగించాల్సిందే

పైస నష్టమే కాదు ప్రాణనష్టం కోల్పోతున్న కష్టజీవులు

కిరాతకంగా దోచుకుంటున్నారు అతికిరాతంగా ప్రాణాలు తీస్తున్నారు

లక్షల కోట్ల పేదల సొమ్మును ఆర్బిఐ బ్యాంకులలో రుణమాఫీ చేసిన ఘనులెవరు

పవిత్ర మైన పేదల సొమ్ములో పాపులంతా పాల్లు పంచుకుంటున్నారు

ఒక్కసారి అసెంబ్లీలో అడుగుపెడితే పదితరాలు తిన్నా తరగని సొమ్ము సంపాదిస్తున్నారు

నాయకుల నెలవారి జీతాలు లక్షల్లో ఉంటే వృధాగా ఖర్చు చేస్తున్నది కోట్లలో ఉంది

ప్రభుత్వ అధికారుల అక్రమ సంపాదన కుష్టు వ్యాధిని తలపిస్తుంది

కష్టజీవుల చెమట రక్త బిందువులు స్వల్పకాసుల కోసం తపిస్తే వాటిని అడ్డంగా ధూచేస్తున్నారు

పైకే నిజాయితీ లోలోపలంతా మాయాజాలమే మనసు నిండా కుట్రలే

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

కష్టజీవుల కష్టార్జితాన్ని పన్నుల రూపంలో దండుకుంటూ అభివృద్ధి రూపంలో తండోపతండాలుగా దోచుకోవడాన్ని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా తప్పుపట్టారు.రాజకీయ నాయకులకు ఉన్నత అధికారులకు నచ్చిన వాళ్ళు ఎంతటి మోసగాళ్లయినా పర్వాలేదు మనవాళ్లేలే అని ఆప్యాయతను పంచుతూ ప్రజాధనాన్ని కష్టజీవుల ధనాన్ని అక్రమంగా దోచుకునే క్రమంలో అవినీతిపరులకు ఎక్కడలేని సహకారం అందిస్తున్నారన్నారు.రాజకీయ నాయకులకు నచ్చని నిజాయితీపరులు ఎంతటి వాళ్లైనప్పటికిని అవినీతిని ప్రశ్నిస్తున్న తరుణంలో ఎక్కడికి అక్కడే అణచివేస్తుతున్నారన్నారు.కష్టజీవులలో ఎక్కువ శాతం దళితులు ఉంటున్నందున కాయకష్టం చేసుకుని సంపాదించుకుంటున్న ఆకాస్తంత సొమ్మును పలవిధాల పన్నుల రూపంలో ప్రభుత్వాలకు చేరవేస్తుండగా ప్రభుత్వానికి చేరే లోపల మధ్యస్థంగా మాయం అవుతున్న సోమ్మును ఎవరు పసిగట్టలేకపో తున్నారన్నారు. మున్సిపాలిటీ శాఖలలో జరుగుతున్న భయంకరమైన అవినీతిని కట్టడి చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యాలై అవినీతిపరులను అత్యంత హొదాలలో అధికారులుగా కొనసాగిస్తున్నారు.దేశవ్యాప్తంగా నాలుగు ప్రధాన స్తంభాలుగా దోపిడి జరుగుతుందని అభిప్రాయపడ్డారు.విద్యావ్యవస్థలను అడ్డం పెట్టుకొని దోచుకోవడం,వైద్య వ్యవస్థలను అడ్డం పెట్టుకుని దోచుకోవడం, రాజకీయపరమైన పదవులతో అడ్డగోలుగా దోచుకోవడం,జర్నలిజం ముసుగులో నీతి తప్పి దోచుకోవడం దేశ సంపదను అతలాకుతలం చేస్తున్నాయన్నారు.ప్రభుత్వ వ్యవస్థల నిర్మాణం కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎక్కడో ఒక కాడ కష్టపడి పని చేసే నిక్కార్సైన జర్నలిస్టులు ఇటు బ్రతకలేక అటు చావలేక బ్రతుకుతెరువును కొనసాగిస్తూ ఆమాత్రం నిజాయితీగా సమాజంలో నిలుస్తున్నందునే అవినీతి అక్రమాలకు అలవాటు పడిన నాయకులు, అధికారులు,దాడులు చేయించాలనే దుర్మార్గపు మార్గాలను ఎంచుకుంటున్నారన్నారు.కాంట్రాక్టర్లకు ఎక్కడలేని గిరాకీ లభిస్తూ సొమ్మొకడిది సోకుడిది అనే విధంగా సంపాదనకు కొదవలేని వ్యాపారాలు చేస్తున్నారన్నారు.పైకి నిజాయితీని ప్రదర్శిస్తూ లోలోపల మాయాజాలమైన మోసాలతో అక్రమ సంపాదనకు అందనంత ఎత్తుకు ఎదిగిపోతున్నారన్నారు.ఒక్కసారి నాయకులుగా ఎన్నికయ్యాక 10 తరాలు తిన్న తరగని ఆస్తులను సంపాదించి కూడపెట్టుకుంటున్నారన్నారు.విలాసవంతమైన ఆస్తుల సంపాదనలో కష్టజీవుల తలరాతలపై తీరని నష్టం

- మిగతా 2లో..

# మెట్రో రెండోదశకు అనుమతించండి

హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యకు ఇదే పరిష్కారం

76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 డిపిఆర్ అందించాం

కేంద్రమంత్రి ఖట్టర్‌తో భేటీలో

సిఎం రేవంత్ రెడ్డి వినతి

బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తోనూ చర్చలు



వివరాలు 7లో

# మూడు రాష్ట్రాల్లో రెండు రోజుల పర్యటన

ప్రధాని మోడీ పర్యటన షెడ్యూల్ ఖరారు

21న విశాఖలో అంతర్జాతీయ యోగాకు హాజరు

న్యూఢిల్లీ,జూన్19(జై భీమ్ న్యూస్):

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల20, 21వ తేదీల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రల్లో పర్యటించనున్నట్లు అధికారికంగా ప్రధాని కార్యాలయం ప్రకటించింది. బీహార్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. ఒడిశాలో కొత్త ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి ప్రధానమంత్రి హాజరవుతున్నారు. 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలుపంచుకోనున్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి విశాఖ కేంద్రంగా ప్రధాని మోదీ నేతృత్వం వహించనున్నారు. 21వ తేదీన ఉదయం 6.30గంటలకు యోగా అనంతరం మోదీ ప్రసంగించనున్నారు. విశాఖ బీచ్ రోడ్డులో నిర్వహించే యోగా కార్యక్రమానికి సామాన్య ప్రజలతో కలిసి మోదీ పాల్గొంటారని ప్రధాని కార్యాలయం ప్రకటించింది. ఈ కార్యక్రమానికి సుమారు 5 లక్షల మంది హాజరవుతారని ప్రధాని కార్యాలయం తెలిపింది.



# ఏడాది కూటమి పాలనపై పోరాడుతున్నాం

వైఫల్యాలు, మోసాలతో కూటమి పాలన

డైవర్షన్‌లో భాగంగానే నేతలపై కేసులతో వేధింపులు

వెన్నపోటు దినంతో నిరసన తెలిపాం

కర్ఫ్యూ పరిస్థితుల మధ్య రెంటపాళ్ల పర్యటన

బాబుకు వెన్నుపోటు రాజకీయాలు

తప్ప మరోటి తెలియవు

ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజలకు మోసం

మ్యానిఫెస్టోపై ఇంటింటికి వెళ్లి ప్రజల ముందే నిలదీస్తాం

మీడియా సమావేశంలో జగన్ వెల్లడి



వివరాలు 2లో

# రాజకీయాల్లో నేరస్థులను ప్రోత్సహిస్తారా

రౌడీలు, గూండాలకు విగ్రహాలు పెడతారా

యోగాను డైవర్ట్ చేయడానికి ఇంత రౌడీయిజమా

నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి

చట్టం తనపని తాను చేసుకు పోతుంది

మేము ఎక్కడా జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదు

రఫ్పా రఫ్పా అంటూ రౌడీయిజం చేస్తామంటే చూస్తూ ఊరుకోవాలా

జగన్ తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు నాయుడు

7



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# కష్టజీవుల సొమ్ము కాజేస్తున్నారు

వాటిల్ల చేస్తున్నారన్నారు.ప్రభుత్వ అధికారులు చేస్తున్న మోసాలను ప్రభుత్వ అధికారులు కొనసాగిస్తున్న అవినీతిని ప్రభుత్వ అధికారులు కొనసాగిస్తున్న అక్రమాల బాటలను నిలుపుదల చేయాల్సిన ప్రభుత్వాలు 'నచ్చిన వాళ్లకు ఒక రకంగా నచ్చని వాళ్లకు మరో రకంగా మర్యాదలు ఇస్తున్నారన్నారు.ఎక్కువ శాతం విద్యా వ్యవస్థలో ప్రైవేట్ విద్యా రంగంతో పాటు ప్రభుత్వ విద్యా రంగాలలో ఎంతో క్లాస్ గా దోచుకుంటున్నారో ఎవ్వరికి దొరకలేనంత పకడ్బందీ తనని ప్రదర్శిస్తున్నారన్నారు.కష్టజీవులలో ఎక్కువ శాతం దళిత వర్గానికి చెందిన కులస్తులే ఉంటుండగా వాళ్లందర్నీ ఆర్థిక సమస్యలు వెంటాడుతుండగా ప్రభుత్వాల అండపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు కోట్ల సంఖ్యల్లో కలవన్నారు.ప్రభుత్వాల దిగజారుడుతనం అంతరించబడినప్పుడే ప్రజలపై ప్రేమానురాగాలు,గౌరవాలు పెరుగుతాయని పేర్కొన్నారు.రైతులను రాజులు చేస్తామని నోటిమాటకు విలువ లేకుండా హామీలిచ్చిన నాయకులంతా నామరూపం లేని మాటలకు ఎగబడుతున్నారన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాలనను గమనిస్తుంటే దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా ఎక్కువగా కసాయితనాన్ని ప్రదర్శిస్తున్నది ముమ్మాటికి ఆంధ్రప్రదేశ్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజాసొమ్మును దోచుకోవడమే కాకుండా దుర్భలంగా, దుబారాగా కష్టజీవుల సొమ్మును ఖర్చుచేస్తూ చివరకు పథకాల అమలు కోసం ప్రశ్నించిన వ్యక్తులను నాలుకలు చీరేస్తాం అనే స్థాయికి రాజకీయ విలువలు దిగజారి పోయాయన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థలలో ఇంచుమించు ప్రైవేటు వ్యాపారాలు కొనసాగడాన్ని మోసగాళ్లయిన అధికారులు ముసుగులో బలైపోతున్న ప్రభుత్వ సొమ్మును ఎవరు కాపాడలేకపోతున్నారన్నారు. తెలుగు రాష్ట్రాల విద్యా శాఖలోతెలంగాణ రాష్ట్రా గురుకులాలకు ప్రాతినిధ్యం విశ్రాంత ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర విద్యా పరిజ్ఞానాన్ని ప్రపంచానికి చాటగలిగారన్నారు.అదే తరహాలో ప్రస్తుతం కొనసాగుతున్న విద్యా కమిషన్ అధికారిగా తన బాధ్యతల్లో అలుపెరుగని కృషి చేస్తున్న విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి పాఠశాల విద్యా వ్యవస్థను ఉన్నతంగాను మారుస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలకు విశ్ తయారు చేస్తున్నారన్నారు.ఇరువురు విశ్రాంత అధికారులను మినహాయిస్తే విద్య ప్రభావం పెద్దగా కొనసాగడం లేదన్నారు.తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి వైస్ చైర్మన్ ఆచార్య ఇటుకల పురుషోత్తం.ఉన్నత విద్యను బలోపేతం చేస్తున్నప్పటికిని విశ్వవిద్యాలయాలలో విచ్చలవిడి అవినీతి దోపిడీ కొనసాగుతూనే ఉందన్నారు.ప్రతి విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు న్యాయం జరిగించే విషయాలలో అధికారులు, పాలకమండలి సభ్యులంతా ఏకమై కావలసినంత పగబడుతూ భిన్నమైన కోణంలో అణిచివేస్తున్నారన్నారు.తెలుగు రాష్ట్రాల్లో విద్యార్థుల పేర్లు చెప్పుకొని విద్యాసంస్థలు కొనసాగిస్తున్న అధికారిక వ్యవస్థలు విద్యార్థుల తల్లిదండ్రులైన కష్టజీవులు చెల్లించే ఫీజులపై జీతాలు తీసుకుంటున్నారన్న సంగతిని నేటికీ గుర్తించలేకపోతున్నారన్నారు. పైగా కష్టజీవుల పిల్లల్ని కసిథీర పగబడుతున్నారన్నారు.గ్రామాలలో మోటు సామెతల సందర్భాలను జ్ఞాపకం చేసుకోవాల్సి వస్తే పేదల ఉసురు పోసుకునోడికి పుట్టగతులు ఉండవనేది సాధారణంగా వాడుక భాషలో ఉపయోగించే కష్టజీవుల సూత్రం అన్నారు.అన్ని రంగాలలో ఆరితేరినోళ్లే అత్యంత మోసగాల్లుగా చలామణి అవుతున్నారన్నారు.ఆర్థిక నష్టమే కాకుండా ప్రాణ నష్టం కూడా కొనసాగిస్తున్న నాయకుల పట్ల కష్టజీవులు ఎంత జాగ్రత్త పడిన జీవితాలు చాలించక తప్పడం లేదన్నారు.ప్రపంచవ్యాప్తంగా భారతదేశంలో మత ప్రచారం అనే పదం ప్రాణాలను తీసేంతగా వెలుగులోనికి వచ్చిందని కేవలం కష్టజీవులను సంపూర్తిగా నాశనం చేయడం కోసం దళిత క్రైస్తవుల పట్ల కొనసాగిస్తున్న క్రూరమైన దాడుల్లో భాగమే కాసాయి గళ్ళ ఆగడాలకు ప్రభుత్వాల సహకారానికి మధ్యగా దాడులు చినరేగబడుతూ ప్రాణాలు కోల్పోతున్న దళిత క్రైస్తవులు...కష్టజీవులు...ఆస్తి నష్టంతో పాటు ప్రాణనష్టాన్ని మూల్యంగా చెల్లించుకుంటున్నారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో దళితులనే వాళ్ళు పోలీస్ స్టేషన్లో కేసులు పెడితే ఎస్సై స్థాయి లాంటి అధికారులు వాళ్లకు ఎక్కడ ముట్టుడవుద్దోనన అని భయపడి బలవంతంగా సిబ్బందితో బయటకు పంపిస్తున్న సంఘటనలను పసిగట్టగలమన్నారు.ప్రజల సొమ్ముతో కష్టజీవుల సొమ్ముతో జీతాలు స్వీకరిస్తున్న అన్ని శాఖలలోని ప్రభుత్వ అధికారులు కష్టజీవుల సొమ్ము కష్టజీవుల సంపదను జీతాల రూపంలో, దోసుకునుడు రూపంలో,లంచాల రూపంలో పోగు చేసుకోవడానికి ఎక్కడ వెనుకాడడం లేదు గాని సేవలు కొనసాగించే కాడ మాత్రం ఎక్కడలేని విరక్తిని కనబరుస్తున్నారన్నారు.రైతు పొలంలో సంపాదించిన సంపాదన ఒకకూలి పొద్దంత కూలి పని చేసుకుని సంపాదించిన సంపాదన కార్మికుడు రోజంతా కాయకష్టం చేసుకొని సంపాదించిన సంపాదన ఇలా చెప్పుకుంటూ పోతే కోట్ల సంఖ్యలో కష్టజీవులు రోజువారీగా సంపాదించుకుంటున్న సొమ్మంతా పనుల రూపంలో జీఎస్టీ ల రూపంలో దోచుకుంటున్న ప్రభుత్వాలు అంతే స్థాయిలో ప్రజలకు సేవ చేయడంలో మాత్రం విఫలమైపోతున్నాయని గమనించలేకపోతున్నాయన్నారు.ఏ పదవిలో కొనసాగుతున్నమనేది ముఖ్యం కాదు గాని కొనసాగుతున్న పదవులలో రాజకీయ నాయకుడైన ప్రభుత్వ అధికారైన కాలర్ ఎగరేసుకొని తిరగగలిగే నిజాయితీ గర్వాన్ని ప్రదర్శించాలని అలాంటి నాయకుల కోసం అధికారుల కోసం సమాజం పరితపిస్తూ ఎదురుచూస్తుందని వాళ్లందర్నీ జై భీమ్ సంస్థ చైర్మన్ గా మనస్ఫూర్తిగా అభినందిస్తూ సమాజం దృష్టిలో గుండెలకు అడ్డుకునే విధంగా వాళ్ల సేవలను సమాజానికి చేరవేస్తామని తెలిపారు.కష్టజీవులను కాపాడలేని ప్రభుత్వాలు కష్టజీవుల పన్నులను తీసుకునే హక్కు లేదన్నారు.

# ఏడాది కూటమి పాలనపై పోరాడుతున్నాం

**వైఫల్యాలు, మోసాలతో కూటమి పాలన**
**డైవర్షన్‌లో భాగంగానే నేతలపై కేసులతో వేధింపులు**
**వెన్నపోటు దినంతో నిరసన తెలిపాం**
**కర్ఫ్యూ పరిస్థితుల మధ్య రెంటపాళ్ల పర్యటన**
**బాబుకు వెన్నుపోటు రాజకీయాలు తప్ప మరోటి తెలియవు**
**ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజలకు మోసం**
**మ్యానిఫెస్టోపై ఇంటింటికి వెళ్లి ప్రజల ముందే నిలదీస్తాం**
**మీడియా సమావేశంలో జగన్ వెల్లడి**

**అమరావతి,జూన్19(జై భీమ్ న్యూస్):**

ఏపీలో ఏడాదిగా కూటమి పాలనలో.. టీడీపీ, ఎల్లో మీడియాతో యుద్ధం చేస్తున్నామని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతలు,పాలన వైఫల్యాలు, మోసాల మధ్య చంద్రబాబు పాలన కొనసాగుతోందన్నారు. గురువారం తాడే పల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడారు. చంద్రబాబు అరాచక పాలనకు వ్యతిరేకంగా జూన్4న ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేశారు. టీడీపీ నేతలు, పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు రెంటపాళ్ల వెళ్లా. కర్ఫ్యూలాంటి పరిస్థితుల మధ్య నా రెంటపాళ్ల పర్యటన జరిగింది. అయినా విజయవంతమైంది. మా పార్టీ శ్రేణుల్ని పరామర్శిస్తే తప్పా? మొన్నటి పొదిలి పర్యటనలో 40వేల మందిపై రాళ్లేసే ప్రయత్నం చేశారు. రైతులు సంయమనం పాటించారు. అయినా కేసులు పెట్టారు. రైతుల సమస్యల గురించి ఎవరూ మాట్లాడకూడదు. సంఘీభావం తెలపకూడదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఎందుకు భయపడు తున్నారు. ఓ టీవీ ఛానెల్‌లో చంద్రబాబు అహంకార మాటలు వినండి. ప్రతిపక్షంను భూస్థాపితం చేస్తారట. ప్రశ్నిస్తున్న వ్యక్తిని భూస్థాపితం చేస్తారా?. ఏడాది కాలంలోనే ఎన్నడూ లేని విధంగా ప్రజల్లో చంద్రబాబు పాలనపై అసహనం పెరిగింది. ఆ అసహనాన్ని డైవర్ట్ చేస్తూ వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులపై, నేతలపై కేసులు పెడుతున్నారు. టాపిక్ డైవర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు, నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. మద్యం కేసులో అక్రమ అరెస్టులు జరుగుతున్నాయి. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అరెస్ట్ చేశారు. చెవిరెడ్డి అరెస్ట్ నిజంగా అశ్చర్యకరం. తప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వాలని గన్‌మెన్‌ను బలవంతం చేశారు. తప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వనందుకు గన్‌మెన్‌పై దాడి కూడా చేశారు. తనపై జరిగిన దాడిని గురించి ప్రస్తావిస్తూ రాష్ట్రపతి, గవర్నర్, డీజీపీకి గన్‌మెన్ లేఖ రాశారు. మరో గన్‌మెన్‌ను ప్రలోభాలకు గురిచేసి వారికి అనుకూలంగా స్టేట్‌మెంట్ ఇప్పించుకున్నారు. చెవిరెడ్డితో పాటు ఆయన కొడుకును కేసులో ఇరికించారు. సొంత నియోజవకర్గంలో గెలవలేని వ్యక్తి. చంద్రగిరిలో ఇబ్బంది ఉండకూడదనే చెవిరెడ్డిని అరెస్ట్ చేశారు. తప్పుడు కేసులో పిన్నెల్లిని అరెస్ట్ చేశారు. మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారు. సుప్రీంకోర్టుకు వెళ్లి బెయిల్ తీసుకొచ్చాం. మళ్లీ తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. సురేష్ భార్యపైనా కేసులు పెట్టారు. వల్లభనేని వంశీపై 11 కేసులు పెట్టారు. జోగి రమేష్ కొడుకు, కాకాణిపై తప్పుడు కేసులు. కృష్ణమోహన్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్‌రెడ్డిపైనా అక్రమ కేసులు పెట్టారు. కొడాలి నాని, సజ్జల రామకృష్ణారెడ్డి, పేర్నినాని, వైవి సుబ్బారెడ్డి,ఆయన కుమారుడిపై తప్పుడు కేసులు. దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే ఆర్కే,అంబటి రాంబాబు, విడదల రజినిపై తప్పుడు కేసులు దళిత ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌పైనా అక్రమ కేసులు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిపై, ఉషశ్రీచరణ్, తోపుదుర్తి ప్రకాష్, గోరంట్ల మాధవ్‌పై కేసులు. ఇలా వైఎస్సార్‌సీపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని చూస్తున్నారు. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు ఏం పాపం చేశారు? ఏం చేశారని కొమ్మినేనిని అరెస్ట్ చేశారు?టీవీ డిబెట్‌లో అనలిస్ట్ మాటలకు కొమ్మినేనికి ఏం సంబంధం? గతంలో కేఎస్ఆర్ ఉద్యోగాన్ని చంద్రబాబు ఊడగొట్టిం చారు. కేఎస్ఆర్ అరెస్ట్ అక్రమమేనన్న సుప్రీంకోర్టు.. తనకున్న విచక్షణాధికారాల్ని ఉపయోగించి ఆయన్ను వెంటనే విడుదల చేయాలని ఆదేశాలించింది. సుప్రీం కోర్టు తీర్పు చంద్రబాబుకు చెంపపెట్టులాంటిదని జగన్ అన్నారు. ప్రజల కోసం ఆలోచన చేసిన ప్రభుత్వం మాది. 32లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చాం. 22 లక్షల ఇళ్లను మంజూరు చేసి 10లక్షల ఇళ్లు పూర్తి చేశాం. చట్టం చేసి మరి నామినేటెడ్ పదవుల్లో మహిళలకు అవకాశం కల్పించ్చాం. మహిళలపై ఎవరికి గౌరవం ఉంది?. మహిళలంటే చంద్రబాబుకు గౌరవం లేదు. వెన్నుపోటు పొడవటంలో చంద్రబాబుకు ఆయనే సాటి అంటూ విమర్శించారు. 5వేల కోట్లు కరెంట్ బిల్లుల బాదుడు,గవర్నమెంట్ స్కూళ్లు కాలేజీ కాలేజీల్ని నిర్వీర్యం చేశాడు. ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల్లో ఫీజుల పేరిట బాదుడే బాదుడే. రేషన్ వెహికల్స్ వాహనాల్ని తీసేశాడు. రేషన్ ద్వారా ఇచ్చే పప్పు దాన్యాల్ని ఎగనామం పెట్టాడు. ఫలితంగా పప్పు దాన్యాల రేట్లు పెంచి బాదుడే బాదుడు. కొత్త ఉద్యోగాలు ఇవ్వాల్సింది పోయి.. సుమారు 3లక్షలపై చీలూకు ఉద్యోగాల్ని తొలగించారు. పంటలకు సరైన మద్దతు లేదు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఏమైనా ఒరిగిందా అంటే? అదీ లేదు. వచ్చీ రాగానే పీఆర్సీ అన్నారు. పీఆర్సీని ఆపేశారు. ఈ జులై 1వ తారీఖుతో కలిసి నాలుగు డీఏ ఇవ్వాలి. ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన 20 వేలకోట్ల వరకు ఆపేశారు. చంద్రబాబు తాను అబద్ధమాడుతూ.. తానెప్పుడూ ప్రభుత్వ ఆస్తుల్ని తాకట్టు పెట్టడం లేదన్నాడు. మద్యం ఆదాయం తాకట్టుపెట్టడం లేదు. కానీ 4-4-2025 నాడు విడుదల చేసిన జీవో 69 కింద ఏపీఎండీసీ కింద 436 మినరల్ ప్రాజెక్ట్‌ను తాకట్టు పెట్టారు. వాటి విలువ 191,000 కోట్లు అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోను అందరూ రెడీగా పెట్టుకోవాలి. చంద్రబాబు తన పాలన గురించి తెలుసుకునేందుకు మీ ఇంటికి ఎమ్మెల్యేలు, ఇతర నేతల్ని పంపిస్తున్నారు. నేతలు వచ్చినప్పుడు మ్యానిఫెస్టో, బాబష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో బాండును అందించారు. ఆ బాండు, ఎన్నికల మ్యానిఫెస్టో చూపిస్తూ ఎంత వరకు ఎన్నికల హామీలు నెరవేర్చారో అడగండి. అప్పుడైనా చంద్రబాబుకు ఎన్నికల హామీలు నెరవేర్చుతారో చూడాలి. ఒకవేళ మీ వద్ద 'బాబు మ్యానిఫెస్టోని గుర్తు తెచ్చుకుంటూ' అనే పేరుతో చంద్రబాబు మ్యానిఫెస్టోను డౌన్‌లోడ్ చేసుకునేలా క్యూఆర్ కోడ్‌ను వైఎస్సార్‌సీపీ అందుబాటులోకి తెస్తుంది' అని అన్నారు. ప్రభుత్వంపై ఫైట్ చేయండి. రాష్ట్ర ప్రజల తరుపున వైఎస్సార్‌సీపీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## ముంబైని ముంచెత్తిన భారీ వర్షం

**ముంబయి,జూన్19(జై భీమ్ న్యూస్):**

మహారాష్ట్ర రాజధాని ముంబయిలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. రోడ్లన్నీ జలమయంగా మారాయి. రోడ్లపై నీరు చేరడంతో వాహనాలు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. భారీ వర్షం కురుస్తుండడంతో ప్రజలు ఎవరు బయటకు రావడంలేదు. వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. బుధవారం సాయంత్రం నుండి ఇప్పటివరకు 200 మి.మీ. వర్షపాతం నమోదైందని వెల్లడించింది. ముంబయి, పరిసర ప్రాంతాలకు ఐఎండి ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. భారీ వర్షాల కురస్తున్న నేపథ్యంలో ప్రజలు అత్యవసరమయితే తప్ప బయటకు రావద్దని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతుండడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రజలు అధికారిక సూచనలను పాటించడంతో పాటు అపోహలకు లోనుకావొద్దని హెచ్చరికలు జారీ చేశారు.

## ప్రియుడితో హోటల్‌లో భార్య శృంగారం

**భర్త రావడంతో గది నుంచి దూకి పారిపోయిన భార్య**

**లక్నో,జూన్19(జై భీమ్ న్యూస్):**

హోటల్ రూమ్‌లో ప్రియుడితో ఉండగా భర్త రావడంతో భార్య భవనం పైనుంచి కిందికి దూకి పారిపోయింది. ఈ సంఘటన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం బాగ్‌పత్ జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బడౌత్ పట్టణంలో శోభిత్ అనే వ్యక్తి తన ప్రియురాలుతో కలిసి హోటల్ రూమ్‌కు వచ్చాడు. అదే సమయంలో హోటల్‌కు భర్త రావడంతో భార్య గమనించింది. హోటల్ భవన పైనుంచి దూకి పారిపోయింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భార్య, ఆమె ప్రియుడితో తనకు ప్రాణహాని ఉందని స్థానిక పోలీస్ స్టేషన్‌లో భర్త ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని భార్యకు కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ఈ దంపతులకు 2019లో వివాహం జరగగా ఒక కుమారుడు ఉన్నాడు.

## నిధులు జమ కాకుంటే అధికారులను కలవండి

**రైతులకు మంత్రి తుమ్మల సూచన**

**హైదరాబాద్,జూన్19(జై భీమ్ న్యూస్):**

రైతు భరోసా నిధులు జమకాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత ఉండి.. బ్యాంకు అంకౌట్లలో డబ్బులు పడని రైతులు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మరోవైపు.. రాష్ట్రంలో కొత్తగా భూముల యాజమాన్యం పొందిన రైతులకు కూడా రైతు భరోసాకు అర్హులవుతారని ప్రభుత్వం తెలిపిన విషయం విధితమే. జూన్ 5వ తేదీ వరకు భూమి యాజమాన్య హక్కులు పొందిన రైతులు కూడా ఈ పథకానికి అర్హులుగా ప్రభుత్వం పరిగణిస్తుంది. క్రమంలో ప్రభుత్వం నిర్ణయించిన జూన్ 20వ తేదీ వరకు రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకోవాలని భావించిన వారు సంబంధిత ఏఈవో దగ్గరకు వెళ్లి అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుందనీ తెలిపారు.. జూన్ 20వ తేదీ వరకు అలా అప్లయ్ చేసుకున్న వారికి మాత్రమే రైతు భరోసా సాయం అందుతుందని అధికారులు తెలిపారు. తెలంగాణ రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రైతు భరోసా నిధులను విడుదల చేస్తోంది. తాజాగా మరో రూ. 1189.43 కోట్లను విడుదల చేసింది. ఐదు ఎకరాల వరకు రైతు భరోసా నిధులు జమ చేసిన సర్కార్.. గురువారం నాడు మరికొంత మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసింది. అధికారిక సమాచారం ప్రకారం.. గురువారం నాడు 4,43,167 మంది రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు జమ చేసింది. ఇప్పటి వరకు 62.47 లక్షల మంది రైతుల ఖతాల్లో రూ. 6404.7 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. ఇక భూమి పరంగా చూసుకుంటే.. 106 లక్షల ఎకరాకు పంట సహాయం అందించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

# రెడ్‌బుక్ తప్ప పేదలను ఆదుకునే చర్యలేవీ

**ఆడపిల్లల రక్షణకు తీసుకుంటున్న చర్యలు శూన్యం**
**చంద్రబాబు తీరుపై మండిపడ్డ జగన్**



**అమరావతి,జూన్19(జై భీమ్ న్యూస్):**

ఎంత సేపు 'రెడ్ బుక్.. రెడ్ బుక్' తప్ప పేదలకు న్యాయం చేయాలనే ఆలోచన కూటమి ప్రభుత్వానికి కనిపించడం లేదని జగన్ పేర్కొన్నారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో జగన్ మీడియాతో మాట్లాడారు. రామగిరి మండలం ఏడుకుర్రాకులలో తొమ్మిదో తరగతి చదువుతున్న బాలికను 14 మంది టీడీపీ వాళ్లు సామూహిక అత్యాచారాన్ని చేశారు. కనీసం ఫిర్యాదు కూడా ఇవ్వనీయకుండా భయపెట్టింది నిజం కాదా?. తండ్రి లేని ఆ కుటుంబాన్నీ భయపడితే వాళ్లు ఊరు విడిచి వెళ్లింది నిజం కాదా?. ఆ బాలికకు న్యాయం చేసే దమ్ము చంద్రబాబుకు లేదా?. న్యాయం చేయాలనే సిన్సియారిటి ఆయనకు లేదు. అనంతపురం జిల్లాలో ఇంటర్ చదువుతున్న గిరిజన బాలిక కనిపించటం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఆరు రోజుల తర్వాత ఆ పాప శవమై దొరికింది. కుప్పం నియోజకవర్గంలో అప్పు చెల్లించలేదని మహిళను చెట్టుకు కట్టేశారు. ఈ మనిషా ఆడవారి గౌరవం గురించి మాట్లాడేది. ఎంత సేపు రెడ్ బుక్.. రెడ్ బుక్ తప్ప పేదలకు న్యాయం చేయాలనే ఆలోచన ఏది?' అని వైఎస్ జగన్ మండిపడ్డారు. 'ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అన్నాడు.. సూపర్ సెవెన్ అన్నాడు. ప్రతీ కుటుంబంలో మహిళలు తన సొంత కాళ్ల మీద నిలబడాలి. మహిళలు స్వయంగా వాళ్ళ కాళ్ల మీద వాళ్లు నిలబడాలి అని ఆరాట పడ్డాం. మహిళలకు ఎంతో చేసింది ఒక్క వైసీపీ ప్రభుత్వం మాత్రమే. చట్టం చేసి మరీ 50 శాతం పదవులు మహిళలకు ఇచ్చిన ఘనత జగన్‌దని అన్నారు. ఎవరికి మహిళల మీద గౌరవం ఉంది అని అడుగుతున్నా. మంచి చేసినా మాకా.. ఆ ముసుగులో ఇలాంటి పనులు చేసిన ఆయనకా. మహిళలకు అయినా.. పిల్లను ఇచ్చిన మామకు అయినా వెన్నుపోటు పొడవటంతో ఆయనకు ఆయనే సాటి. ఎన్నికల ముందు జగన్ సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోవు.. ఇంకా మెరుగైన కార్యక్రమాలు చేపట్టి ముందుకు తీసుకెళ్తా అని చెప్పిన చంద్రబాబు.. చూ మంతర్ అంటూ సూపర్ సిక్స్ మొత్తం చేసేసా అని చెబుతున్నారు. ఎవరైనా సూపర్ సిక్స్ అని అడిగితే నీ నాలుక మందం అని బెదిరిస్తున్నారు. నిరుద్యోగ యువతకు ఏడాదికి 36 వేలు ఇస్తామని చెప్పారు.. ఎంత ఇచ్చారు. ఒక్కరికి ఇచ్చిన పాపాన పోలేదు. 18 ఏళ్లు నిండిన మహిళకు ఆడబిడ్డ నిధి ఇస్తామన్నారు.. 2.10 కోట్ల మంది మహిళలు ఓటర్లుగా ఉన్నారు. 60 ఏళ్లు నిండిన వాళ్లను తీసేస్తే 1.80 కోట్ల మంది ఉన్నారు. ఇప్పుడు మళ్ళీ పీ4 అని కొత్త డ్రామా ఆడుతున్నారు. 1.59 కోట్ల మందికి దీపం గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వాలి అంటే 4109 కోట్లు ఖర్చు అవుతుంది. దీనికి టికీ ఏడాది బ్జడెట్ కేటాయింపు 860 కోట్లు. మరి చెప్పిన మాటలు మొత్తం మోసం కాదా అని అడుగుతున్నా' అని జగన్ ప్రశ్నించారు. 'మహిళలకు ఉచిత బస్సు అన్నిటికన్నా సులభం. రాష్ట్రంలో మహిళలు మొత్తం ఎదురుచూస్తున్నారు. సంవత్సరం అయ్యింది, పండుగల పేర్లు మారుతున్నాయి. అధ్యయనం కోసం ఎక్కడికో వెళ్ళాల్సిన పనేముంది.. ఆర్టీసీకి డబ్బులు ఇస్తే చాలు. ఎవరికి కావలసిన వాళ్ళు అక్కడకు వెళ్ళి చూసి వస్తారు. 50 ఏళ్లకు పెన్షన్ అన్నారు.. రాష్ట్రంలో 20 లక్షల మంది అర్హులు ఉన్నారు. మొదటి సంవత్సరం ఎవరికీ ఇవ్వలేదు.. రెండవ ఏడాది వచ్చింది. ఇచ్చే పెన్షన్లు కూడా తగ్గించేశారు. ఎన్నికల తర్వాత ఐదు లక్షల పెన్షన్లు తీసేసారు. ఒక్కటి కొత్తది ఇవ్వకపోగా ఐదు లక్షల పెన్షన్లు తీసేసారు. ప్రధాని పీఎం కిసాన్తో సంబంధం లేకుండా రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేలు ఇస్తా అన్నాడు. గత ఏడాది ఒక్కరికి కూడా రూపాయి ఇవ్వలేదు.. ఇది మోసం కాదా? అని ప్రశ్నించారు. . రాష్ట్రంలో 10,716 కోట్లు ఇవ్వాల్సింది ఎగగొట్టారు. తల్లికి వందనం పేరిట తల్లులకు వంచన చేస్తున్నారు. ప్రతీ విద్యార్థికి ఎలాంటి షరతులు లేకుండా ఒక్కొక్కరికీ 15 వేలు ఇస్తా అన్నాడు. ఆంక్షలు లేవు.. కటింగ్ లు లేవని చెప్పారు. వీళ్ళందరికి ఇవ్వాలంటే 13 వేల కోట్లు కావాలి.. ఇస్తానంటున్నది 8 వేల కోట్లు.

## వేగంగా రైతుభరోసా నిధుల బదిలీ

**హైదరాబాద్,జూన్19(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వానాకాలం పంటల పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు భరోసాను రికార్డు వేగంతో పంపిణీ చేస్తోంది. కేవలం తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు ఆర్థిక శాఖ ఏ రోజుకారోజు నిధులను విడుదల చేస్తుంది. వ్యవసాయ శాఖ అందించిన జాబితాల ప్రకారం రైతుల ఖాతాల్లో నగదును జమ చేస్తోంది. అయితే, 16వ తేదీన రైతు నేస్తం వేదికగా స్వయంగా సీఎం రైతు భరోసా చెల్లింపులను ప్రారంభించారు. నాలుగు రోజుల్లోనే రికార్డు వేగంతో 6,405 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ప్రకటించింది. గురువారం సాయంత్రం నాటి వరకు రాష్ట్రంలో ఐదు ఎకరాల్లోపు భూములున్న రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమయ్యాయి.

## సంపాదకీయం

# బనకచర్లపై బిఆర్ఎస్ రాజకీయ చిచ్చు !

బనకచర్ల ప్రాజెక్టుపై రాజకీయ నాయకులు మళ్ళీ వివాదం రేపి పబ్బం గడుపుకునే ప్రయత్నంలో ఉన్నారు. గతంలో ఉమ్మడి ఎపిలో బాబ్లీ గొడవ చేశారు. అది సమిసిపోయింది. తాజాగా బనకచర్ల దొరికింది. ఇప్పుడు దీనిని సాగదీస్తూ, సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసే యత్నాలు మొదలయ్యాయి. రాయల సీమకు నీరందిస్తామని జగన్‌తో లంచ్ మీటింగ్‌లో ప్రకటించిన కెసిఆర్ పార్టీ బిఆర్ఎస్ ఇప్పుడు బనకచర్లపై విమర్శలు అందుకుంది. బనకచర్ల అనేది వృథాగా పోతున్న గోదావరి నీళ్లను మాత్రమే నిల్వచేసే ప్రాజెక్ట్. దీని నిర్మాణంతో ఎగువన ఉన్న తెలంగాణలో నీటిని తరలించుకునే అవకాశం లేదు. పైన నీళ్లు లేకుంటే గోదావరి ఎండిపోతుంది. అప్పుడు బనకచర్లకు నీరు వెళ్లడం అసాధ్యం కూడా. మొన్నటి వరకు తెలుగు రాష్ట్రాలు ఒక్కటే. ఉమ్మడి ఎపి అయినా, విడిపోయి రెండు రాష్ట్రాలుగా వేరయినా రైతులు, ప్రజలు ప్రయోజనాలు పొందాల్సిందే. నిజానికి గోదావరిలో ఏటా వందల టిఎంసిల నీరు వృథాగా సముద్రంలో కలుస్తున్నాయి. ఇలా మనం ఏటా వర్షాకాలంలో వృథాగా పోతున్న నీటిని చూసి చింతిస్తున్నాం తప్ప అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నించడం లేదు. కాళేశ్వరం పేరుతో కట్టిన ఆనకట్ట వృథాగా పోయింది. కేవలం కమీషన్ల కోసం కట్టి ఇంజనీరింగ్ ప్రతిభ అని చెప్పుకున్న కెసిఆర్, ఇప్పుడేమో, దానిపై విచారణ సాగగానే మాటమారుస్తున్నారు. కాళేశ్వరం సరిగా కట్టివుంటే, సరైన ప్రాంతంలో డిజైన్ చేసివుంటే గోదావరి నీళ్లను మనం ఉపయోగించుకునే వీలుండేది. కానీ ఇప్పుడది తెల్ల ఏనుగులా మారింది. రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకోవడానికి ఎలా వ్యవహరిస్తారన్న దానికి కాళేశ్వరం ప్రత్యేక ఉదాహరణ. బిబిసి సహా అనేక చోట్ల దీనిని మానవనిర్మిత అద్భుతంగా ప్రచారం చేసుకున్న కెసిఆర్, ఆయన బృందం ఇప్పుడు కేబినేట్ అనుమతితోనే నిర్మించామని మాటమార్చారు. నిజానికి గోదావరి జలాలను ఎంతగా వినియోగించుకుంటే అంతమంచిది. చుక్కనీరు కూడా సముద్రంలో కలిసి పోకుండా తెలంగాణ, ఎపిలు ఉమ్మడిగా ప్రణాళికలు సిద్దం చేయాలి. అంతేగాని వివాదాలు కాదు. దీనికోసం కేంద్రాన్ని కలవడం, సుప్రీం కోర్టుకు వెళ్లడం సరికాదు. ఈ వ్యయహారంలో చిచ్చురాజేసి చలి కాచుకోవాలన్న బిఆర్ఎస్ ప్రయత్నాలు కూడా ఆమోద యోగ్యం కాదు. నిజానికి బనకచర్ల అనుసంధానంపై రగడను బీఆర్ఎస్ పార్టీ ప్రముఖంగా లేవదీసింది. ఆ పార్టీ అధికార మీడియాలో ప్రతిరోజూ వరసబెట్టి ఈ అనుసంధానానికి, ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేక కథనాలు వస్తున్నాయి. ఎగువ రాష్ట్రమైన తెలంగాణ ఉపయోగించుకోగా మిగిలిన నీరే కిందకు పోతుందనే స్పృహ లేకుండా బీఆర్ఎస్ తీరు ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంభకోణం బీఆర్ఎస్ పార్టీ మెడకు చుట్టుకోవడంతో దాన్ని పక్కదారి పట్టించేందుకు బనకచర్ల వ్యవహారాన్ని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు దెబ్బ తిని నీటిని నిల్వ చేయక పోవడానికి, అవినీతిపై కమిషన్ విచారణ చేయడంతో వ్యూహాత్మకంగా బిఆర్ఎస్ బరితెగింపు రాజకీయం చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై న్యాయ విచారణ జరుపుతున్న ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరై ప్రశ్నలకు సమాధానమిచ్చారు. అయితే కాళేశ్వరం ఎపిసోడ్ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు బీఆర్ఎస్ పార్టీ బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై దుమ్మెత్తి పోస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి వాదనలు తీసుకుని వచ్చే వారి రాజకీయ దురుద్దేశ్యాలను ఎండగట్టాల్సిందే. ఈ నీటిని పూర్తిగా ఎలా నిలువరించాలో ఆలోచన చేయాలి. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లు కిందకు వస్తేనే ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకొనే వీలుంటుంది. అప్పుడే బనకచర్లకు నీరు వెళుతుంది. అంతే తప్ప సముద్రంలోకి వెళ్లదు. ఈ ఆలోచన మంచిదే. మహారాష్ట్ర కట్టిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తితేనే శ్రీరామ్‌సాగర్‌కు నీళ్లు వస్తున్నాయి. గోదావరి నదిలో దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ తన వాటాకు మించి ప్రాజెక్టులు కట్టుకొంటే పై నుంచి అవసరమైన మేరకు నీళ్లు రాకుంటే అవి వృధాగా ఉండాల్సిందే. బనకచర్ల ద్వారా వృధానీటి తరలింపు సఫలమైతే నదుల అనుసంధానానికి అడుగు వేసిన వారం అవుతాం. కేంద్రం కూడా ఇలాంటి సమస్యలపై సత్వరంగా స్పందించి, ఇరు రాష్ట్రాల ప్రతినిధులతో చర్చించాలి. అంతేతప్ప తాత్సారం చేయరాదు. చోద్యం చూడరాదు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటివాటాల వివాదం అపరిష్కృతంగా ఉంది. కృష్ణా విషయంలో తరచూ కీచులాటలు తప్పడం లేదు. ఒకవేళ బనకచర్ల సాకారం అయితే కృష్ణాపై ఒత్తిడి తగ్గుతుంది. గోదావరి ట్రిబ్యునల్ కేటాయించిన 1486.85 టీఎంసీల్లో 957.85 టీఎంసీల నీళ్లు తమవని తెలంగాణ చెబుతున్నది. ఇదే నిజమైతే...ఈ నీటిని నిలవచేయడానికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మించాలి. ట్రిబ్యునల్ నియామకమైతే దాని ముందు తన వాటాను గురించి వాదించవచ్చు. ప్రస్తుతం తను చెబుతున్న వాటా మేరకు కొన్ని ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఆమోదం కోసం కృషి చేస్తున్నది. తెలంగాణ కూడా గోదావరి జలాలను ఒడిసిపట్టే ప్రయత్నం చేయడంలో తప్పు లేదు. అయితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా, ఇక్కడి నుంచి నీరు కిందికి పోతేనే వారి ప్రయత్నం ఫలిస్తుంది. ఎగువ రాష్ట్రాలు నిర్మించే ప్రాజెక్టులపై సాధారణంగా దిగువ రాష్ట్రాలు అభ్యంతరాలు చెబుతాయి. ఎందుకంటే దిగువన ఉన్న తమకు నీరు వస్తుందో రాదో అన్న భయం ఉంటుంది. ఆల్మట్టి, నారాయణపూర్ , బాబ్లీ ప్రాజెక్టులు ఇలా కట్టినవే. దీంతో కృష్ణా గోదవరుల్లో సకాలంలో నీరు రావడం లేదు. ఎగువన భారీ వర్షాలు పడి, ప్రాజెక్టుల్లోకి నీరు వస్తేనే కృష్ణమ్మ గలగలలు వినిపిస్తాయి. ఇదే క్రమంలో తెలంగాణ ప్రాజెక్టులు కడితే ఎపికి నష్టం తప్ప, ఎపి ప్రాజెక్టులు కడితే తెలంగాణకు నష్టం ఉండబోదు. పోలవరం వల్ల వరద ముంపు ఉందంటున్న తెలంగాణ నేతలు, దానినీరు మరింతగా రాకుండా కిందకు వెళితే మంచిదే అన్న విషయం ఆలోచించడం లేదు. దిగువన ఉండే ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు కట్టుకొంటే ఎగువన వుండే తెలంగాణకు ఏ విధంగా నష్టం కలుగుతుందో బిఆర్ఎస్ నేత హరీష్ రావు చెప్పాలి. రాయలసీమకు నీళ్లు పారిద్దామన్న కెసిఆర్ ఈ పంచాయితీపై ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలి. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టులకు వాడుకోగా ఏటా అపారమైన వరదనీరు వెల్లువెత్తుతుంది. ఈ వరదనీటిని వాడుకొనేందుకే గోదావరిపై బనకచర్ల అనుసంధానం రూపకల్పన చేస్తున్నారు. ఈ వివాదం జటిలం కావడానికి బిఆర్ఎస్ కారణం తప్ప మరొకరు కాదు. దీంతో పాటు జగన్మోహన్‌రెడ్డి కూడా బాధ్యులే. 2020లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కృష్ణ జలాలు పంపకానికి తోడు, గోదావరి జలాల వాటాలు తేల్చేందుకు ట్రిబ్యునల్ వేయాలని తీర్మానం చేశారు. అయితే కృష్ణ జలాల ట్రిబ్యునల్ కోసమే కేసీఆర్ పట్టుబట్టారు. దానితో బీజేపీ 2023 ఎన్నికల్లో రాజకీయ లబ్ది కోసం కృష్ణా ట్రిబ్యునల్ వేసింది. కానీ గోదావరి ట్రిబ్యునల్ ఇంతవరకు వేయలేదు. కేసీఆర్ లాగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గోదావరి ట్రిబ్యునల్ కోసం కేంద్రం వెంట పడలేదు. సంవత్సరం గడచిపోయినా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా గోదావరి ట్రిబ్యునల్‌పై అంత పట్టుదలగా లేదు. గోదావరి ట్రిబ్యునల్ నియామకమై ఎవరి వాటాలు ఎంతో తేలిపోయి ఉంటే, ఇప్పుడు గోదావరి బనకచర్ల అనుసంధానంపై తెలంగాణ వ్యతిరేకించే అవకాశం ఉండేది కాదు. పైగా ఏ నదీ పరీవాహక ప్రాంతంలోనైనా చిట్టచివరన వుండే రాష్ట్రానికి మిగులుతో పాటు వరద జలాలపై హక్కులు లభిస్తాయి. ఇది గుర్తిస్తే మంచిది

# అమెరికా వెళ్లే విద్యార్థులకు వీసోదయం

**వీసా ఇంటర్వ్యూలను పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటన**
**సోషల్ మీడియా ఖాతాలను పరిశీలిస్తామని వెల్లడి**

**వాషింగ్టన్,జూన్19(జై భీమ్ న్యూస్):**

అమెరికాలో చదువుల కోసం ఎదురుచూస్తున్న విదేశీ విద్యార్థులకు అగ్రరాజ్యం గుడ్‌న్యూస్ చెప్పింది. ఇటీవల తాత్కాలికంగా నిలిపివేసిన విద్యార్థి వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను మళ్లీ ప్రారంభించింది. అయితే, వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలను తప్పనిసరిగా తనిఖీ చేస్తామని వెల్లడించింది. ఈమేరకు అమెరికా విదేశాంగ శాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ ఏడాది మే చివరి వారం నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగును తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. వీసా జారీకి అవసరమైన సామాజిక మాధ్యమ ఖాతాల పరిశీలనకు సన్నాహాలు చేస్తున్నామని, అందుకే వీసాల జారీని నిలిపివేశామని అప్పట్లో విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ క్రమంలోనే తాజాగా సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేస్తూ వీసా అపాయింట్‌మెంట్ల ప్రక్రియను పునరుద్ధరించింది. ఈ సోషల్ మీడియా వెట్టింగ్‌తో తమ దేశంలోకి వచ్చేందుకు ప్రయత్నించే ప్రతి వ్యక్తిని పూర్తిగా పరిశీలించేందుకు వీలు లభిస్తుంది. వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా అనే దాన్ని అంచనా వేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని అధికారులు తనిఖీ చేయనున్నారు. దీన్నే 'సోషల్ మీడియా వెట్టింగ్' అంటారు. సంబంధిత విద్యార్థుల సోషల్ మీడియా ప్రొ÷ళ్లైను పరిశీలించిన తర్వాతే వీసా మంజూరు చేస్తారు. ఉదాహరణకు.. ఎవరైనా విద్యార్థి తమ సామాజిక మాధ్యమ ఖాతాలో పాలస్తీనా జెండాను పోస్ట్ చేసినట్లయితే ఆ వ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. వారి వల్ల దేశ భద్రతకు ఏ ప్రమాదం లేదని నిర్ధరించుకున్న తర్వాతే వారిని అమెరికా విద్యాసంస్థల్లో చదువుకునేందుకు అనుమతినిస్తారు. అప్పుడే వారికి విద్యార్థి వీసా లభిస్తుంది. వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాలను యూఎస్ కాన్సులర్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. ఇందుకోసం దరఖాస్తుదారులు తమతమ సోషల్ మీడియా ప్రొఫైళ్ల ప్రైవేటు సెట్టింగ్స్‌ను మార్చుకుని 'పబ్లిక్' ఆప్షన్ పెట్టుకోవాలి' అని విదేశాంగ శాఖ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు.

# ఇరాన్ అణు స్థావరాలు దెబ్బతిన్నాయా?

**ఇజ్రాయిల్ దాడులతో అణు ప్రమాదం ఉందా**

**టెహ్రాన్,జూన్19(జై భీమ్ న్యూస్):**

ఇరాన్ అణ్వాయుధ ప్రణాళికలను నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగిస్తోంది. ఇప్పటికే దాడుల్లో ఇరాను ముఖ్యులు హతమయ్యారు. ఖొమేనిని కూడా అంతమొందిస్తామని అంటున్నారు. ఇకపోతే పలు యురేనియం శుద్ధి కేంద్రాలను ఐడీఎఫ్ ధ్వంసం చేసింది. అయితే.. అణు బాంబుల తయారీ కోసం టెహ్రాన్‌కు ఉన్న అన్ని వనరులను సమూలంగా నాశనం చేసేందుకు ఇజ్రాయెల్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా అరాక్ హెవీ వాటర్ రియాక్టర్ ప్రాంతాన్ని ఖాళీ చేయాలంటూ ఐడీఎఫ్ పోస్ట్ పెట్టడం గమనార్హం. ఆ తర్వాత కాసేపటికే అక్కడ ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఈ ప్లాంట్ ఉపగ్రహ చిత్రాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ అక్కడి ప్రజలకు ఐడీఎఫ్ వార్నింగ్ ఇచ్చింది. ఆ రియాక్టర్ సమీపంలోని ప్రజలు తక్షణమే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని హెచ్చరించింది. ఈ పోస్ట్ చేసిన కొన్ని గంటలకే అరాక్ హెవీ వాటర్ రియాక్టర్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. అయితే, ప్రస్తుతానికి అక్కడ రేడియేషన్ ప్రమాదం ఏదీ లేదని తెలుస్తోంది. అరాక్ హెవీ వాటర్ రియాక్టర్.. టెహ్రాన్‌కు నైరుతి దిశగా 250 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ హెవీ వాటర్‌ను న్యూక్లియర్ రియాక్టర్లు చల్లబర్చేందుకు ఉపయోగిస్తారు. అయితే ఈ ప్రక్రియలో ప్లూటోనియం ఉప ఉత్పత్తిగా లభిస్తుంది. దీన్ని అణ్వాయుధాల తయారీలోనూ వినియోగిస్తారు. అంటే.. శుద్ధి చేసిన యురేనియం లేకుండానే అణుబాంబును అభివృద్ధి చేసేందుకు ఇరాన్‌కు ఉన్న ప్రత్యామ్నాయ మార్గం ఇది. 2015లో ప్రపంచదేశాలతో కలిసి ఇరాన్ అణుఒప్పందంపై సంతకం చేసింది. ఆ ఒప్పందానికి అనుగుణం గానే 2019లో హెవీ వాటర్ రియాక్టర్ సెకండరీ సర్క్యూట్‌ను టెహ్రాన్ ప్రారంభించింది. అప్పట్లో ఈ అరాక్ రియాక్టర్‌ను రీడిజైన్ చేసేందుకు ఇరాన్‌కు బ్రిటన్ సాయం చేసింది. ప్లూటోనియం ఉత్పత్తిని పరిమితం చేసేలా దీన్ని పునర్‌నిర్మించేందుకు సన్నాహాలు జరిగాయి. అయితే, ఇరాన్ మాత్రం దీనికి విరుద్ధంగా ప్లూటోనియం ఉత్పత్తిని పెంచుతున్నట్లు తెలిసింది. సాధారణంగా ఈ కార్యక్రమాలపై ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఎంఇం) ఇన్‌స్పెక్టర్ల నిఘా ఉంటుంది. కానీ, ఇరాన్ వీరిపై ఆంక్షలు విధించడంతో.. హెవీ వాటర్ రియాక్టర్ కేంద్రం సామర్థ్యాలపై అంచనాల్లేకుండా పోయాయని ఐఏఈఏ వెల్లడించింది.

# నాలుగోసారి సిట్ ముందుకు ప్రభాకర్ రావు

**ట్యాపింగ్ సమాచారం ఆధారంగా వరుస ప్రశ్నలు**

**హైదరాబాద్,జూన్19(జై భీమ్ న్యూస్):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు విచారణకు హాజరయ్యారు. నాలుగోసారి ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నారు. 2023 నవంబర్ 15న 600 మంది ఫోన్లు ట్యాప్‌పై ప్రభాకర్ రావును సిట్ ఆఫీసర్లు విచారించారు. ఇప్పటి వరకు ఎవరెవరి ఫోన్లు ట్యాప్ జరిగిందనే దానిపై ప్రణీత్ రావు, తిరుపతన్న, భుజంగరావు, రాధాకిషన్‌రావు ఇచ్చిన స్టేట్‌మెంట్లపై సుదీర్ఘంగా మూడు సార్లు విచారణ జరిపి ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. నాలుగో సారి విచారణలో భాగంగా వ్యక్తిగతంగా చేసిన ట్యాపింగ్ వ్యవహారంపై విచారణ జరుపనున్నట్లు తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా 2023, నవంబర్ 15న ఏకంగా 600 మంది ఫోన్లు ట్యాప్ అయ్యాయి. వీరి ఫోన్ ట్యాప్‌కు సంబంధించి కచ్చితంగా నిబంధనలకు విరుద్ధంగా నడిచిందని గుర్తించిన సిట్.. దీనిపై ప్రభాకర్ రావును ప్రశ్నిస్తున్నారు. మావోయిస్టుల సానుభూతిపరుల పేరుతో రాజకీయ నేతలు ఫోన్లు ట్యాపింగ్ జరిగినట్లు సిట్ గుర్తించింది. టెలికాం సర్వీస్ నుంచి సిట్ బృందం కీలక సమాచారాన్ని సేకరించింది. పదవీ విరమణ పొందిన తరువాత ప్రభాకర్ రావు ఓఎస్డీగా ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఫోన్ లీగల్ ఇంటర్ ఇంటర్ సెప్షన్‌కు డిజిగ్నేటెడ్ అథారిటీగా నియమించడంపై సిట్ విచారణ చేస్తోంది. డిజిగ్నేటెడ్ అథారిటీ హోదాలో 7 రోజులు మాత్రమే అనుమానిత ఫోన్‌లు నిఘా పెట్టాల్సి ఉంటుంది. అయితే చట్ట విరుద్ధంగా గడువు ముగిసిన ఫోన్స్‌పై నిఘా, ట్యాపింగ్‌కు పాల్పడినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఏడు రోజులు తరువాత అనుమతి ఫోన్స్‌పై నిఘా పెట్టాలంటే రివ్యూ కమిటీ అనుమతి ఉండాల్సి ఉంది.

# ఇరాన్ అధినేత ఖొమేనీ హత్య సాధ్యమేనా?

**ఇజ్రాయిల్ దూకుడను ట్రంప్ అడ్డుకున్నాడా**
**ఖొమేనీ తరవాత ఇరాన్ భవిత్యవం ఏమిటి?**

**టెహ్రాన్,జూన్19(జై భీమ్ న్యూస్):**

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని హత్య చేయాలన్న ఇజ్రాయెల్ ప్రణాళికను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అడ్డుకున్నట్లుగా ఇటీవల పలు నివేదికలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కమాండర్ చనిపోయిన విషయం తెలిసిందే. ఇజ్రాయెల్ సైతం ఈ వార్తలను తోసిపుచ్చలేదు. సుప్రీం కమాండర్‌కు అనుకోని విధంగా ఏదైనా జరిగితే కొత్తగా బాధ్యతలు ఎవరు స్వీకరిస్తారనే చర్చ జరుగుతున్నది. ఇరాన్ రాజకీయాలు సంక్లిష్టంగా ఉన్నప్పటికీ నిపుణులు మాత్రం ఖమేనీ కుమారుడు అతని తర్వాత సుప్రీం లీడర్‌గా వచ్చేందుకు అవకాశం లేదని స్పష్టం చేస్తున్నారు. ఇటీవల 30 మంది ఇరానియన్ నిపుణులతో నిర్వహించిన బీబీసీ పర్షియన్ పోల్‌లో.. అయతుల్లా అలీ ఖమేనీ రెండో తనయుడు మోజ్‌తబా తన తండ్రి బాధ్యతలను చేపడుతాడని విశ్వసిస్తున్నట్లుగా తేలింది. కానీ, ఇరాన్ సొంత వ్యవస్థ అడ్డంకిగా మారే అవకాశం ఉంది. వంశపారంపర్య వారసత్వం ద్వారా అధికారాన్ని బదిలీ చేయాలన్న ఆలోచన 'ఇస్లాం వ్యతిరేకంగా' పేర్కొన్నారు. షాను తొలగించిన అయతుల్లా రుహోల్లా ఖమేనీ.. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా తీవ్రస్థాయిలో స్పందించారు. ఇది రాచరికం కంటే మెరుగైంది ఏమీ కాదన్నారు. ఈ విషయంలో ఆయన ఆలోచనలు ప్రసంగాలు, ఇతర రచనలను సేకరించిన 21-సంపుటాల సముదాయం సహిఫెయే ఇమామ్ ఖమేనీలో నమోదయ్యాయి. 1989లో ఖమేనీ తర్వాత సుప్రీం నాయకుడిగా మారిన ఖమేనీ.. వంశపారంపర్య పాలన ఇస్లామిక్ వ్యవస్థకు తగదని అన్నారు. ఇరాన్‌లో అయతుల్లా రుహోల్లా ఖమేని చిత్రం ప్రతిచోటా కనిపిస్తుంది. ఇరాన్ కరెన్సీ నోట్లు.. తరగతి గదులు.. ప్రభుత్వ భవనాల్లో ఆయన చిత్రం కనిపిస్తుంది. ఆయన 1979 ఇస్లామిక్ విప్లవానికి నాయకత్వం వహించారు. పాశ్చాత్య దేశాల మద్దతు ఉన్న షాను పదవి నుంచి తొలగించారు. అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ 1983 నివేదికలో.. ఖమేనీ ప్రభావం లేకుండా ఈ విప్లవం సాధ్యమయ్యేది కాదని పేర్కొంది. మతం-రాజకీయాలు విడదీయరానివని ఆయన భావించేవారు. ఇస్లాం అంటే రాజకీయాలని ఆయన ఓ సారి వ్యాఖ్యానించారు. ఆయనపై షియా విశ్వాసాల లోతైన ప్రభావం కనిపిస్తుంది. ఆయన తాత సయ్యద్ అహ్మద్ ముసావికి భారత్‌తో సంబంధాలున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకీ పట్టణం ఆయన స్వస్థలం. 1979 ఇస్లామిక్ విప్లవానికి నాయకత్వం వహించిన ఖమేనీ తన తాత అహ్మద్ ఆధ్యాత్మిక మార్గం నుంచే ప్రేరణ పొందారు. అహ్మద్ భారతదేశం నుంచి ఇరాన్‌కు వెళ్లారు. ఖమేనీ ఆ తర్వాత ఇరాన్ దేశ మొదటి సుప్రీం నాయకుడు అయ్యాడు. ఇరాన్‌ను దైవపరిపాలనా రాజ్యంగా మార్చాడు. అహ్మద్ తన భారతీయ మూలాలను ప్రతిబింబించడానికి 'హిందీ' అనే పేరును తన పేరులో కలిపి పెట్టుకున్నాడు. అహ్మద్ 1830లో బారాబంకీని వదిలి వెళ్లాడు. ఆయన తండ్రి దిన్ అలీ షా 1700లో మధ్య ఇరాన్ నుంచి భారతదేశానికి ప్రయాణించాడు. 1800 ప్రాంతంలో జన్మించిన అహ్మద్.. మొఘల్ సామ్రాజ్యం పతనం తర్వాత భారతదేశంలో బ్రిటిష్ నియంత్రణ పెరుగుతున్న సమయంలో లక్నో నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న బారాబంకీ సమీపంలోని కింటూరు గ్రామంలో పెరిగాడు. ఇస్లాంకు పునరుజ్జీవనం అవసరమని.. ముస్లింలు సమాజంలో తమ స్థానాన్ని తిరిగి పొందాలని నమ్మిన ముస్లిం ప్రముఖుల్లో ఒకడు. ఆయన షియా మత గురువు. 1800 ప్రారంభంలో భారతదేశం నుంచి ఇరాక్‌కు బయలుదేరాడు. ఆ సమయంలో పర్షియా పేరుతో పిలువబడ్డాడు. 1830లో నజాఫ్‌లోని అలీ సమాధిని సందర్శించాడు. 1834 నాటికి ఇరానియన్ పట్టణమైన ఖోమిన్‌కు వెళ్లి ఒక ఇల్లు కొనుక్కున్నాడు. అక్కడే కుటుంబాన్ని ప్రారంభించాడు. ఆయన ప్రయాణం తన మతంపై నమ్మకంతో దాన్ని వ్యాప్తి చేయాలనే కోరిక ఉండేది. ఖోమిన్‌లో ఆయన మూడుసార్లు వివాహం చేసుకున్నాడు. ఆయనకు ఐదుగురు సంతానం. వారిలో ఒకరు రుహోల్లా ఖోమినీ తండ్రి మోస్తఫా. ఆయన 1902లో జన్మించాడు. అహ్మద్ హిందీ 1869లో తుదిశ్వాస విడిచారు. ఖమేనీ పుట్టడానికి చాలా కాలం ముందే అహ్మద్ హిందీ మరణించినప్పటికీ.. కుటుంబ విలువలు, విశ్వాసం సుప్రీం లీడర్ ఖమేనీ ద్వారా ఇరాన్ భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించాయి.

# ఎల్‌బి స్టేడియంలో నేడు యోగా

**ఏర్పాట్లను పరిశీలించిన కిషన్ రెడ్డి**

**హైదరాబాద్,జూన్19(జై భీమ్ న్యూస్):**

అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025ను పురస్కరించుకుని ఎల్బీ స్టేడియంలో ఉక్కు మరియు బొగ్గు, గనుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 5:30 గంటలకు ప్రారంభమయ్యే 24 గంటల కౌంట్‌డౌన్ వేడుకలకు భారీ ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణ, భద్రత, సదుపాయాలు, వేదిక ఏర్పాట్లపై అవసరమైన సూచనలు చేశారు. 21వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా యోగ దినోత్సవ వేడుకలు జరగబోతున్నాయని తెలిపారు. భారత ప్రభుత్వం తరపున, రాష్ట్ర ప్రభుత్వాల తరఫున దేశంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాం.. విశాఖపట్నం వేదికగా యోగా కార్యక్రమాల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ప్రజల నాగస్వామ్యంతో క్షయ రహిత జిల్లాగా సమాజం నిర్మిద్దాం






**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వరంగల్ , టీబీ అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో పిల్లల్లో క్షయ వ్యాధి నివారణ గురించి అవగాహన, శిక్షణ కార్యక్రమం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతలో నిర్వహించారు. కార్యక్రమ ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బీ సాంబశివరావు మాట్లాడుతూ డివిజన్, మండల స్థాయిల్లో పిల్లల్లో క్షయను గుర్తించడం పై అవగాహన మరియు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా ఆస్పత్రులు సామాజిక ఆరోగ్య కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రైవేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం తో క్షయ రహిత జిల్లాగా మార్చుదాం అన్నారు. క్షయ వ్యాధి ఒక అంటువ్యాధి దీని యొక్క ప్రివలెన్స్ రేట్ రోజురోజుకు అధికమవుతున్నది కాబట్టి ప్రజలంతా క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో పరీక్షలు నిర్వహించుకోని తగిన చికిత్సలు తీసుకోవాలన్నారు. పెద్దలకు వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే త్వరగా గుర్తిస్తాము కానీ చిన్నపిల్లలలో వ్యాధి లక్షణాలను గుర్తించడంలో కొంత ఆలస్యం జరగడం వలన చాలామంది పిల్లలు క్షయ వ్యాధితో మరణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యు నైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్, డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ కొమురయ్య, క్షయ వ్యాధి నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆచార్య, జిల్లా విద్యాశాఖదికారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ అర్చన, డాక్టర్ విజయ్ కుమార్, మెడికల్ ఆఫీసర్లు, సీడీపీవో లు, క్షయ నియంత్రణ సిబ్బంది, డిప్యూటీ డెమో, ఆర్ బి ఎస్ కే సిబ్బంది, ఆశా నోడల్ పర్సన్స్, టీబీ అలర్ట్ ఇండియా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం, స్టేట్ టెక్నికల్ మేనేజర్ హెప్సిభా, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ గుండె సురేందర్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**యువజన కాంగ్రెస్ నేత గోవిందు శ్వేత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత,ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందు శ్వేత ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దానం శిబిరాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మీడియా, కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన గోవిందు శ్వేతని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభినందించారు. అనంతరం ప్రధానం చేసిన దాతలకు ఎమ్మెల్యే సర్టిఫికేట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. స్వతంత్ర దేశం నుంచి నేటి వరకు ఈ దేశం కోసం ప్రాణత్యాగాలు చేస్తున్న ఏకైక కుటుంబమని, రాహుల్ గాంధీ అట్టడుగు వర్గాలకు అండగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేపట్టిన రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి ఎన్నో పథకాలతో నేడు పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందు శ్వేత, ఏఐసీసీ సభ్యులు డా. పులి అనిల్ కుమార్, కార్పొరేటర్లు తోట వెంకన్న, జక్కుల రవీందర్ యాదవ్, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రైతుల ఖాతాల్లో రైతు భరోసా రూ.126.80కోట్లు జమ

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**




జిల్లాకు చెందిన రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రూ. 126.80 కోట్లను జమ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ గురువారం తెలిపారు. వానాకాలం సీజన్లో రైతులకు పంటల సాగుకు మద్దతునిస్తూ జిల్లాకు చెందిన 14 మండలాల రైతులకు రైతు భరోసా పథకం కింద నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. హనుమకొండ జిల్లాలోని 14 మండలాలకు చెందిన 135765 మంది రైతులకు రూ. 126.80 కోట్లను పంటల సాగు కు పెట్టుబడి సహాయాన్ని జమ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.

## విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

పోలీస్ అధికారులు అప్పగించిన పనుల్లో రాణించాలంటే వృత్తిలో నైపుణ్యం సాధించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. యూనిట్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ప్రారంభించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ రేట్ పరిధిలో వరంగల్ కమిషనరేట్ చెందిన సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ జోన్లతో పాటు ఇతర పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొంటున్న డ్యూటీ మీట్ పోటీలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో రెండు రోజుల పాటు నిర్వహించబడుతాయి. ఈ డ్యూటీ మీట్ లో పోలీస్ అధికారులు నిరంతరం నిర్వహించే విధులకు సంబంధించి అధికారులు, సిబ్బందికి డ్యూటీ మీట్ ద్వారా తమ ప్రతిభ కనబర్చడం జరుగుతుంది. ఇందులో భాగంగా కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్,హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్,, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటో మరియు వీడియో గ్రఫీ విభాగాల్లో పోటీలను నిర్విహించబడుతాయి. ఈ పోటీల్లో విభాగాల వారిగా రాణించిన వారిని జోనల్ స్థాయిలో నిర్వహించబడే పోలీస్ డ్యూటీ మీట్ ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ ఏడాది రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ పోటీలకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో నిర్వహింబడుతుంది. ఈ పోటీలను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ మాట్లాతుడుతూ పోలీస్ అధికారులు వృత్తినైపుణ్యం సాధించడం ద్వారా, నేరస్థులను త్వరితగతిన గుర్తించడంతో పాటు, ప్రజలకు సత్వరమే న్యాయం అందించగలమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు షేక్ సలీమా, అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్ అదనపు డిసిపి రవి, సురేష్ కుమార్, ప్రభాకర్ రావు, బోనాల కిషన్ తో పాటు, జోనల్‌కు చెందిన ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి సీతానాగరం గ్రామంలో రైతు మృతి

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**



ఈ నెల 18న ఉదయం హసన్ పర్తి మండలం సీతానగరం గ్రామానికి చెందిన సూదుల రవీందర్(59) రెడ్డి తండ్రి అంకిరెడ్డి తన వ్యవసాయం భూమి వద్దకు వరి నారుకు నీరు పెట్టడానికి వెళ్లి విద్యుత్ ఘాతానికి గురై మరణించడం జరిగిందని కుటుంబసభ్యుల సమాచారం తో కేసు నమోదు చేసారని హసన్ పర్తి ఇన్స్పెక్టర్ చేరాలు తెలిపారు.

## ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టరేట్ లోని పలు ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం పరిశీలించారు. ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్ జిల్లా కలెక్టరేట్ లోని పరిపాలన విభాగం, డీ, ఇ సెక్షన్లతోపాటు ఎలక్షన్ సెల్, మినీ కాన్ఫరెన్స్ హాల్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, చైల్డ్ కేర్ సెంటర్, రికార్డు రూమ్, ఎన్ఐసి, వీడియో కాన్ఫరెన్స్ హాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి అధికారులను కలెక్టర్ పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, కలెక్టరేట్ ఏఓ గౌరీ శంకర్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## దొంగలు దొంగిలించిన ద్విచక్ర వాహనం ఓనర్ కి అప్పగించిన హన్మకొండ పోలీసులు




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ వారు పోచమ్మ మైదానంలో వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి బైక్ నడుపుతూ వచ్చి దూరంగా బండి వదిలిపెట్టి పోయిన విషయం గమనించిన హెడ్ కానిస్టేబుల్ రవి ఆ బండి దగ్గరకు వెళ్లి పరిశీలించగా బండి నెంబర్ టిఎస్ 03-ఈయూ -4074 ఫ్యాషన్ ప్లస్ బండి, అట్టి టూ వీలర్ను వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో పెట్టి, బండి డీటెయిల్స్ తెలుసుకోగా అట్టి బండి హనుమకొండ సమ్మె నగర్ కు చెందిన వైనాల రమేష్ ది అని తెలిసింది. అట్టి వ్యక్తికి ఫోన్ చేయగా మా ఇంటి ముందు 25 మే 2025 రోజున బండి పెట్టుకోగా రాత్రి సమయంలో ఎవరో దొంగలు దొంగిలించుకుపోయారు. హనుమకొండ పిఎస్ లో ఎఫ్ఐఆర్ 294/2025 యూ/ఎస్ 303(2) బిఎన్ఎస్ గా కేసు నమోదు అయిందని తెలిపాడు. హెడ్ కానిస్టేబుల్ రవి, అట్టి బండి ఓనర్ రమేష్ కు బండి దొరికింది మా పిఎస్ లో ఉంది అని చెప్పగా, అట్టి ఓనర్ సమక్షంలో హనుమకొండ పోలీస్ వారికి అట్టి వెహికల్ ను అందజేయడం జరిగింది. ద్విచక్ర వాహనం దొరకడంలో చురుకైన పాత్ర వహించిన హెడ్ కానిస్టేబుల్ రవిని వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ అభినందించినాడు.

## ఎం.ఎన్.జేలో మాక్ డ్రిల్ల్

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**




రెడ్డిహిల్స్‌లోని ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆస్పత్రిలో గురువారం అగ్ని ప్రమాదాలపై మాక్ డ్రిల్ నిర్వహించారు.డీ.ఎఫ్.ఓ టి వెంకన్న నేతృత్వంలో జరిగిన మాక్ డ్రిల్ తో రోగులు,రోగి సహాయకులకు ప్రమాదాలపై అవగాహన కల్పించారు.ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.అగ్ని ప్రమాదాల సంభవిస్తే తీసుకోవలసిన చర్యలను గురించి వివరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ పి వెంకన్న ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ ఎం శ్రీనివాసులు హాజరై మాకు డ్రిల్లును ను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంవో నిర్మల సర్దార్, ఏ.డి.ఎఫ్ .ఓ.కే యుగంధర్,ఎస్ ఎఫ్ ఓ చాణుక్య హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా



# ఆర్టీసీ తొలి ఉమెన్ డ్రైవర్ సరిత ఎంతోమందికి ఆదర్శం

**ఘనంగా సన్మానించిన మంత్రి సురేఖ**





హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

తెలంగాణ ఆర్టీసీలో తొలి మహిళా బస్ డ్రైవర్‌గా చేరిన సరిత, ఈ దేశంలోని ఎంతోమంది మహిళలకు ఆదర్శమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. గురువారం డ్రైవర్ సరిత, మంత్రి సురేఖను వారి జూబ్లీహిల్స్ నివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా సరితను శాలువాతో మంత్రి ఘనంగా సత్కరించారు. రానున్న రోజుల్లో మరింత రాణించాలని మంత్రి అభిలాషించారు. ఈ నేపథ్యంలో సరిత తన కుటుంబ సమస్యలు మంత్రి సురేఖకు నివేదించగా, ఎటువంటి సమస్యలున్నా తనను సంప్రదించాలని సూచించగా, ఆమె మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# మెట్రో పేజ్ 2 అనుమతికి కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

హైదరాబాద్ మెట్రో ఫేజ్–%××% కు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కి విజ్ఞప్తి చేశారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్–%××% అవసరం ఎంతో ఉందని వివరంగా తెలియజేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్ తో వారి నివాసంలో సమావేశమయ్యారు. రూ. 24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మెట్రో ఫేజ్–%××% సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా సాగడంతో పాటు రహదారులపై రద్దీ తగ్గుతుందని.. సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్–%××% ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# వృథా నీటి వినయోగంపై ఎందుకీ రాద్ధాంతం

**కాళేశ్వరానికి నేనెప్పుడైనా అడ్డుపడ్డానా**
**ఎపి సిఎం చంద్రబాబు నాయుడు**

**అమరావతి,జూన్19(జై భీమ్ న్యూస్):**

సముద్రంలో కలిసే వృథా నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసమని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. బనకచర్లపై తెలంగాణ వివాదం చేయడం సరికాదని అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరి నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయని, పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతి రాని ప్రాజెక్టులేనని చెప్పారు.'మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం? తెలంగాణపై ఎప్పుడైనా గొడవ పడ్డానా? కృష్ణాలో తక్కువ నీటిపై గొడవ పడితే లాభం లేదు. కొత్త ట్రైబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి. ఏపీ, తెలంగాణ ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందాం. ఎవరూ ఎవరిపైనా పోరాడాల్సిన అవసరం లేదు. కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయని సూచించారు. గోదావరిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. కృష్ణానదిలో మాత్రమే నీళ్లు తక్కువగా ఉన్నాయి. కొత్త అథారిటీ ఎలా కేటాయిస్తే అలా తీసుకుందాం. కాళేశ్వరం ప్రాజెక్టుకు నేను ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని చంద్రబాబు అన్నారు. వృథా నీటి విషయంలో గొడవ పడడం ద్వారా ప్రయోజనాలు ఉండవన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణానికి యూనివర్సిటీ భూములను కేటాయించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**అన్యక్రాంతమవుతున్న యూనివర్సిటీ భూములను కాపాడాలి**
**యూనివర్సిటీ భూముల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలి**
**కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కాకతీయ యూనివర్సిటీకీ చెందిన పదిహేను ఎకరాల భూములను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణానికి ఈ నెల పదిహేడవ తారీఖున కాకతీయ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మీటింగులో ఎజెండా పెట్టి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్ ఆమోదించిన నిర్ణయాన్ని యూనివర్సిటీ విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా వ్యతిరేకిస్తూ బుధవారం కాకతీయ యూనివర్సిటీ అతిధి గృహంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల బాధ్యులు మాట్లాడుతూ వెంటనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి యూనివర్సిటీ భూములు కేటాయించడానికి ఆమోదం తెలిపిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, యూనివర్సిటీ అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేసారు. వెంటనే యూనివర్సిటీ భూముల పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలనీ, గతంలో కూడా అన్యక్రతానికి గురైన యూనివర్సిటీ భూములు హద్దులు నిర్ణయించి యూనివర్సిటీ చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ ను ప్రభుత్వం ఇవ్వడం ఆహ్వానించదగ్గ విషయమే అయితే దాని నిర్మాణానికి యూనివర్సిటీ భూములను కేటాయించడం సబాబు కాదనీ, ఇప్పటి వరకు యూనివర్సిటీ భూములను పోలీస్ స్టేషన్, సిఆర్పిఎఫ్ క్యాంపులకు ఇతర ప్రభుత్వ వినియోగాలకు వాడుకుంటూనే ఉన్నారు. అయితే ఇది కేవలం తాత్కాలికంగా ఉపయోగించుకునే వెసులుబాటును మాత్రమే కల్పించిన, వారు పూర్తిస్థాయిలో యూనివర్సిటీ భూముల్లోనే నిర్మాణాలు చేసుకొని ఉంటూ, రోజురోజుకు యూనివర్సిటీ భూములను సిఆర్పిఎఫ్ వాళ్లు గ్రౌండ్ నెపంతో శుభ్రం చేసుకోని, వారి పరిధిని విస్తరించుకున్న కాకతీయ యూనివర్సిటీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా భవిష్యత్ తరాలకు, అకాడమిక్ అవసరాలకు కావలసినటువంటి యూనివర్సిటీ భూములను రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి దుర్మార్గంగా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్ ఆమోదించడం హేయమైన చర్యగా భవిస్తూ, వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని యూనివర్సిటీ భూములను పరిరక్షించాలనీ, లేని యెడల విద్యార్థి సంఘాలు, విద్యార్థుల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ఉద్యమాలు చేపడతామని వారన్నారు. ఈ పత్రిక సమావేశంలో పాల్గొని మాట్లాడిన విద్యార్థి సంఘాల నాయకులు పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, డిఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్, బిఆర్ఎస్వి యూనివర్సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పస్తం అనిల్, పిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సనత్ జయ సూర్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ శివ, ఎఐడిఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు మధులు మాట్లాడారు. అలాగే ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు సాయి కోబ్లర్, ఉప్పుల శివ, జశ్వంత్, గణేష్, సురేష్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



# దేశ ప్రగతి కోసం రాహుల్ సేవలు అవసరం





**భారతదేశ అత్యంత దయనీయ స్థితిలో ఉంది**
**రాహుల్ గాంధీ లాంటి యువనేత దేశ యువతను ప్రభావితం చేస్తున్నారు**
**ప్రజా ఉద్యమాలకు ఊపిరి లాంటిది కాంగ్రెస్ పార్టీ**
**దేశ సంక్షేమం కోసం ప్రాణ త్యాగాలు చేసిన రాహుల్ గాంధీ కుటుంబం**
**రాహుల్ గాంధీ ఉద్యమం తోటే బీసీ కులగణన**
**రాహుల్ గాంధీ జన్మదిన పురస్కరించుకొని ఎమ్మెల్యే రేవూరి ఆదేశాలతో మెగా రక్తదాన శిబిరం**
**హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్**

**ఆత్మకూర్ జై భీమ్ న్యూస్:-**

భారతదేశ సంక్షేమం కోసం ప్రాణ త్యాగాలు చేసిన రాహుల్ గాంధీ కుటుంబం.ఉద్యమం తోటే బీసీ కులకన జరుగుతుందని యూత్ కాంగ్రెస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ అన్నారు.గురువారం పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.రెడ్ క్రాస్ సొసైటీలో రక్తదాన శిబిరంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకులు, యువకులు,100 స్వచ్ఛందంగా వచ్చి రక్తదాన చేసారు. అలాగే పరకాల నియోజకవర్గంలో 5 వేల నోట్ నోట్ బుక్స్ లను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాహుల్ గాంధీ దేశంలో పాదయాత్ర చేసి ఉద్యమాన్ని ముమ్మరం చేయడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి బీసీ కులగన చేస్తుందన్నారు. నాడు భారతదేశం కోసం దివంగత ప్రధాన మంత్రులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ లు ప్రాణ త్యాగాలు చేసి భారతదేశ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. బీసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ లేక అన్యాయం జరుగుతుందని గుర్తించి ఉద్యమం చేసి కులగణనకు ఆధ్యుడైన రాహుల్ గాంధీకి దేశ బీసీలందరూ రుణపడి ఉంటారన్నారు.100 మంది యువకులు రక్తదానాన్ని చేయగా వారందరినీ ఆత్మకూరు నాయకులు అభినందించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి పనుల్లో కూడా యువత చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్, మండల అధ్యక్షుడు తనుగుల సందీప్ ఎంతో రిస్కు తీసుకొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసినందుకు వారిని సమన్వయ కమిటీ సభ్యులు, మండల నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు కమలాపురం రమేష్,ఇంచార్జి మనోజ్,రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు,ముద్దం సాంబయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రాజేష్,శ్రవణ్,దామెర అధ్యక్షులు నల్ల సుధాకర్,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మంగరాజు, సిలువేరు రాజు, ప్రవీణ్,పోలేపక కార్తీక్,పిట్టల రాజకుమార్, కరీం పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాణ సంకటంగా మారిన మడికొండ చౌరస్తా





**నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో భారీ లారీలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు**
**భారీ గేట్లు ఏర్పాటుచేసిన పట్టించుకోకుండా వెళ్తున్న భారీ వాహనాలు**
**భయం గుప్పెట్లో వాహనదారులు**
**పట్టించుకోని సంబంధిత అధికారులు..**

హనుమకొండ జిల్లా జై భీమ్ న్యూస్

జిల్లా కేంద్రానికి కోత వెటు దూరంలో హనుమకొండ నుండి హైదరాబాద్ వెళ్లే రహదారిలో ఉన్నటువంటి మడికొండ మెయిన్ చౌరస్తాలో భారీ వాహనాలు గ్రామంలోకి చదవడం భారీకేలు ఏర్పాటు చేసినప్పటికీ కూడా అతి భారీ వాహనాలు వెళ్లడం భారీకేట్లకు తగులుతుండడం ఆ వాహనాలు వెళ్లినప్పుడు భారీ కేడులకు తగులుతుండడం చూసిన ప్రజలు వాహనదారులు భయభ్రాంతులతో ఉండడం జరుగుతుంది అని, ప్రతినిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో హనుమకొండ నుండి హైదరాబాద్ వెళ్లే ప్రధాన రహదారి కూడలిలో నుండి మడికొండ గ్రామంలోకి భారీ వాహనాలు చొరబడకుండా నిర్మించిన భారీ కేడులను సైతం తగులుతూ వెళ్తున్న లారీలు డీసీఎంలు అధికలో లోడులతో వెళ్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడంపై ప్రజలు వాహనదారులు నిత్యం భయాందోళనలతో కడుపుతున్నట్లు గ్రామ ప్రజలు గుసగుసలాడుతుండడం జరుగుతుంది. బుధవారం రోజున టిప్పర్లు బిసిఎంలు భారీకేట్లను తగులుతూ వెళ్తుండడం పై ప్రజలు భయాందోళన గురయ్యారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని పోలీసు వారిని జిల్లా కలెక్టర్ గారిని మడికొండ గ్రామ ప్రజలు కోరుతున్నారు. దీనిపై అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి మరి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# వచ్చే స్థానిక ఎన్నికల్లో దివ్యాంగులకు భాగస్వామ్యం కల్పించాలి !

**మానసిక ధైర్యాన్ని అధిగమించినప్పుడే మార్పు సంభవిస్తుంది**
**దివ్యాంగులకు న్యాయం చేయాలేని ప్రభుత్వాలు**
**ప్రభుత్వాల ప్రగతి పేదల కోసమై నప్పుడు దివ్యాంగులు కనబడడం లేదా**
**తొలి దశ ఉద్యమంతో కాస్తంత ఊరట....మలిదశ ఉద్యమంతో మరపురాని విజయం దరిచేరేనా!**
**దివ్యాంగుల శక్తి ప్రభావం దేనిలో తక్కువా!.**
**దివ్యాంగులు స్వయం శక్తులుగా ఎదగాలంటే ప్రభుత్వాలు అండగా నిలవాలి.**
**మాట ఇవ్వడం వేరు మాట నిలబెట్టుకోవడం వేరు నేటి సమాజంలో ఏం జరుగుతుంది.**
**దివ్యాంగుల పట్ల దయ చూపలేని ప్రభుత్వాలు.**
**దివ్యాంగులు రాజకీయ శక్తులుగా ఎదగాల్సిందే.**

**ప్రొఫెసర్ శ్రీనివాస రావు పెదమళ్ళ**
**విభాగాధిపతి**
**ప్రభుత్వ పాలనా శాస్త్రం**
**మానవ వనరుల నిర్వహణ శాస్త్రం**
**కాకతీయ యూనివర్సిటీ**
**వరంగల్ అర్బన్.. 9866067910**



**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:**

సభ్య సమాజంలో దివ్యాంగుల సామాజిక, ఆర్థిక, రాజకీయ, సంస్కృతి వాటాలను సవ్యాంగులు దోపిడీ చేయడం షరా మాములుగా మారిందనేది జగమెరిగిన సత్యం. సమాజంలో నా మతం, కులం, ప్రాంతమని నయా ప్రేమలు ఓలకపోసే వారు అదే మతం, కులం, ప్రాంతాల్లో ఉన్న దివ్యాంగులను ఎందుకు ఆమడ దూరంలో పెట్టుతూ అతి చులకనగా చూడటం అంతు పట్టని సమస్యగా మిగిలి పోతుంది. తరాలు మారిన దివ్యాంగుల తలరాతలు మారకుండా వీరికి రావలిసిన వాటాలను, ఫలాలను అందకుండా సవ్యాంగులు దోపిడీ చేయడం హ్యేయనీయం. ఒకటి, రెండు శాతం ఉన్న కులాలే రాజ్యాలు ఏలుతుంటే ఇరవై శాతం ఉన్న దివ్యాంగులు అటూ రాజ్యాధికారాన్ని సాధించుకోలేక ఇటూ రాజ్యాంగ అధికారాన్ని ఉపయోగించుకోలేక అన్ని సాధికారితాలకు దూరం అవుతున్నారు. పాలనా పరంగా రాజకీయంగా దివ్యాంగులకు భాగస్వామ్యం లేకపోయేసరికి మరింత సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారు. దివ్యాంగులకు కనీస హక్కులు, సహజ న్యాయలు అందేటట్లు పాలక పక్షాలు చేయడం లేదు. వైకల్య వివక్షత లేని సమాజ నిర్మాణ లక్ష్యాలను మానవ హక్కుల కోణం నుండి పరిశీలన చేయించాలి. నిత్య జీవితంలో హింసను అరికట్టడానికి దివ్యాంగులకు ఉన్న చట్టాలను అమలు పర్చాలి. మానవ హక్కులకు, దివ్యాంగుల హక్కులకు గల పరస్పర సంబంధాన్ని నిరంతరం బేరిజ్ చేసి అధ్యయనం చేయించాలి. పాలనా వ్యవస్థలు నడిపే ఉన్నత స్థాయి అధికారులు గాని, రాజకీయ అధిపతులు గాని, మంత్రాంగ వేత్తలు గాని దివ్యాంగులు లేక పోయేసరికి వీరి జీవితాలు ఆదివారం అమావాస్య అర్ధరాత్రి ఎండలు కాసినట్లుగా వర్ధిల్లుతుంది. దివ్యాంగులు అన్ని వివక్షతలను దిగమింగుకొని, నిగ్రహించుకొని, కన్నులు దాటాని కన్నీళ్లతో రాజకీయ పక్షాలకు ఎంత దగ్గర అవుదామన్నా ఓటు వేసే యంత్రాలుగా వినియోగించుకొన్న తర్వాత ఆమడ దూరంలో పెట్టుతున్నారనేది యాదర్థం. కంచే చేను మేసినట్లుగా రక్షించవలసిన పాలనా వ్యవస్థలు, రక్షణ వ్యవస్థ లు దివ్యాంగుల పట్ల నిమ్మకు నిరేత్తి నట్లుగా వ్యవహరించటం కడు శోచనీయం. ఏ పార్టీ చరిత్ర చూసిన ఏముంది గర్వకారణమన్నట్లుగా దివ్యాంగుల ఓటు బ్యాంకును ప్రతి ఎన్నికల్లో దోపిడీ చేయడం పరిపాటిగా మారిందనుటలో ఎటువంటి సందేహం లేదు. 2004 వరకు అప్పటి సీఎం చంద్రబాబు పాలనలో దివ్యాంగులను పరికరాలకే పరిమితం చేసినారని 2007 లో నుంచి పద్మశ్రీ మంద. కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు దివ్యాంగులు చేయడం మూలంగా అప్పటి సీఎం వైయస్ఆర్ సానుకూలంగా స్పందించటం జరిగినది. తర్వాత దివ్యాంగులు ఒక్క వైపు తన హక్కుల కోసం పోరాటం చేస్తూనే మరొక్క వైపు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం ఉద్యమాలు చేయడం జరిగిందనేది వాస్తవం. ప్రత్యేక తెలంగాణ వచ్చిన తర్వాత పది సంవత్సరాల కేసీఆర్ పాలనాలో ఒక పెన్షన్ కే దివ్యాంగులను పరిమితం చేసి ఎన్నో విధాలుగా అవమాన పర్చడమే కాక మోసం చేయడం జరిగినది. దీని మూలంగా గంపేడు ఆశతో "మార్పు " కోసం దివ్యాంగులందరు 2023 లో కాంగ్రెస్ కు బ్రహ్మ రథం పట్టి గెలిపించట%శీ% చేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో లో పేజీ 8,అంశం 8 లో స్థానిక ఎన్నికల్లో ఛత్తిజ్ గడ్ తరహా లో దివ్యాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈమధ్యనే మన పొరుగు ప్రక్క రాష్ట్రం తమిళనాడులో స్థానిక ఎన్నికల్లో దివ్యాంగులను నామినేటెడ్ పద్ధతిలో భాగస్వామ్యం చేయడానికి చట్టం చేశారు. ఇట్లానే తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ రిజర్వేషన్స్ కల్పిస్తే ప్రతి గ్రామ పంచాయతీలో వార్డ్ మెంబర్ గా ఒక పురుష, మహిళ దివ్యాంగులకు అవకాశం కల్పించిన 25,000 మందికి అవకాశం కల్గుతుంది. ఇప్పుడు జూలై లో జరిగే స్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పించకపోతే హామీని తుంగలో తొక్కినట్లే అవుతుంది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయినా కానుంచి అన్ని వర్గాలకు వరాల మీద వారాలు ప్రకటిస్తూ దివ్యాంగులను పూర్తిగా విస్మరించటం అత్యంత విచారకరమైన విషయం.రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఆరు వెయ్యిలు పెన్షన్ ఊసే లేకుండా కళ్ళు ఉండి కాభోదుల వలే పాలనా చేయడం మూలంగా ఏడాదిన్నర నుండి జీవ శవాలుగా దివ్యాంగులు బ్రతుకుతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా, ప్రజా ప్రతినిధులు ఎన్ని ఊకదంపుడు ప్రస%ూ%గాలు ఎన్ని చెప్పిన దివ్యాంగుల జీవితాల్లో వెలుగు కల్పించకపోగా అడుగడుగునా అత్యంత వివక్షతకు, దోపిడీ, పీడన, అపహాస్యాలకు, అవమానాలకు, అన్యాయాలకు ఒక వైపు గురి చేస్తూ మరొక్క వైపు సాంఘిక న్యాయం, ఆర్థికభివృద్ధి, రాజకీయ చైతన్యం, అభివృద్ధి, మానసిక వికాసం చెందే విధంగా ఏ పాలనా పరమైన చర్యలు చేపట్టడం లేదు. చివరికి దివ్యాంగుల కమిషన్, ప్రత్యేక కోర్ట్స్ వంటి దివ్యాంగుల హక్కుల చట్టాలైనా అమలు చేయకపోవడం మూలంగా పేదరికం, నిరక్షరాస్యత, అమాయకత్వం, అజ్ఞానం, అనారోగ్యం నుంచి విమిక్తి జరగటం లేదు. రాజకీయ అధికారం మాస్టర్ "కీ " అని అంబేద్కర్ చెప్పినట్లుగా రాజకీయ అధికారం ఎవరి చేతుల్లో ఉంటే వారే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే అవకాశం ఉంటుంది. అందుకని దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు ఇప్పటికైనా మేల్కొని ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైంది. గ్రామ స్థాయి నుండి దివ్యాంగులు ఏకమవ్వాలి.పలు రాజకీయ పార్టీల సమావేశాల్లో రాష్ట్ర%శీ%లో ఉన్న దివ్యాంగుల జనాభాను, ఓటు బ్యాంకును ప్రకటించమని నిలదీయాలి. దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్స్ కల్పించిన పార్టీలకే దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు ఓట్లు వేయాలి. దివ్యాంగ ఓటర్లులను బానిసలుగా వాడుకొంటున్న అన్ని రాజకీయ పార్టీలకు వచ్చే స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి చరమ గీతం పాడవలసిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయ ప్రక్రియలో ప్రజలందరికి భాగస్వామ్యం కల్పించడం ప్రజాస్వామ్య మౌలిక సూత్రం. ఈ దిశలో దివ్యాంగులందరు పోరాడితే ఇంకా పోయేది ఏమిలేదని చైతన్యం కావాలి.

**జై భీమ్ ఛైర్మన్ స్పందన..**

తెలుగు రాష్ట్రాల్లో 100 శాతం దివ్యాంగులైన కాకతీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు పెదమళ్ళ శ్రీనివాసరావు దివ్యాంగుల సంక్షేమం కోసం తన ఆచార్య పరిజ్ఞానంతో లెక్కలేనన్ని వ్యాసాలు రాస్తుండడం ప్రభుత్వాలు గమనిస్తున్నప్పటికిని న్యాయం చేయకపోవడం వెనకపాటు తనాన్ని పప్రదర్శిస్తున్నందున దివ్యాంగులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ న్యాయపోరాటం చేస్తున్న జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ దివ్యాంగుల సంక్షేమం కోసం ఎనలేని పాటుపడుతున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వాలు దివ్యాంగులను చిన్నచూపు చూస్తున్నాయని దాని వల్ల దివ్యాంగులు తీవ్ర నిరాశకు,మనస్థాపానికి గురవుతున్నారన్నారు. దివ్యాంగులు రాజకీయ శక్తులుగా ఎదగడంలో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు.దివ్యాంగుల కోసం మలిదశ ఉద్యమాన్ని ప్రారంభించి కొనసాగిస్తున్నది ముమ్మాటికి జై భీమ్ సంస్థ అన్నారు.దివ్యాంగుల సంక్షేమం దివ్యాంగుల పరిరక్షణ దివ్యాంగుల అభివృద్ధి దివ్యాంగులైన మేధవులకు సముచితమైన స్థానం దక్కడం కోసం అన్ని వర్గాల ఉద్యమకారులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.దివ్యాంగుల ఉద్యమ సంఘాలతో పాటు తన వంతు కృషి తన వంతు పోరాటం తన వంతు ఉద్యమం దివ్యాంగులకు న్యాయం జరిగే వరకు కొనసాగిస్తూనే ఉంటానని హామీ ఇచ్చారు.రాష్ట్రం విడిపోయి నాటినప్పటినుండి ప్రస్తుత కాలం వరకు దివ్యాంగుల సంక్షేమాన్ని ఏర్పాటు చేయాలని లెక్కలేనన్ని సార్లు దివ్యాంగులు ప్రభుత్వాలను కోరుకొండడం ప్రభుత్వాలు వాళ్లను మోసగిస్తుండడం భాదేస్తుందన్నారు.దివ్యాంగులకు హామీలు ఇవ్వడం నెరవేర్చకపోవడం లాంటిది ప్రభుత్వాలకు తగదన్నారు.దివ్యాంగులకు రావలసిన రిజర్వేషన్ల వాటాలను ప్రభుత్వం పక్కగా అమలు పరిచి తీరాల్సిందేనని డిమాండ్ చేశారు.రానున్న ఎన్నికల్లో దివ్యాంగులకు తగిన ప్రాథమిక కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు.గ్రామస్థాయిలలో దివ్యాంగులకు ఏమాత్రం మేలు జరగడం లేదని కనీసం రాజకీయపరంగా వాళ్లకు అవకాశం కల్పిస్తే వాళ్ళ సంక్షేమాన్ని వాళ్లే అభివృద్ధి పరుచుకుంటూ ముందుకు సాగగలుగుతారని దానికోసమైనా ప్రభుత్వం దివ్యాంగుల పట్ల మనసు కేంద్రీకృతం చేసుకోవాలని నేరుగా సూచించారు.

# మహబూబాబాద్ జిల్లాలో దారుణ ఘటన

**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**



జిల్లాలో సభ్యసమాజం తలదించుకునే దారుణ ఘటన చోటుచేసుకుంది. కన్న కూతురి ప్రేమ వ్యవహారానికి అడ్డుచెప్పాడన్న కోపంతో సొంత కుటుంబ సభ్యులే ఓ వ్యక్తిని దారుణంగా కొట్టి చంపారు. ఈ దారుణమైన సంఘటన మరిపెడ మండలం డీఎస్ఆర్ జెండాల్ తండాలో మంగళవారం జరిగింది. ఈ హత్య తాలూకు వివరాలను మరిపెడ సీఐ రాజ్‌కుమార్‌గౌడ్ మీడియాకు వెల్లడించారు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం డీఎస్ఆర్ జెండాల్ తండాకు చెందిన ధారావత్ కిషన్ (40)కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొద్ది రోజుల క్రితం కిషన్ చిన్న కుమార్తె పల్లవి అదే తండాకు చెందిన భూక్య సురేశ్ అనే యువకుడితో తరచూ ఫోన్‌లో మాట్లాడుతుండటాన్ని గమనించాడు. ఈ విషయంపై కుమార్తెను కిషన్ మందలించాడు. దాంతో తన ప్రేమను తండ్రి అంగీకరించడం లేదని పల్లవి తీవ్ర ఆగ్రహానికి గురైంది.ఈ క్రమంలోనే కిషన్ భార్య కావ్య, ఇద్దరు కుమార్తెలు రమ్య, పల్లవి, ఆమె ప్రియుడు భూక్య సురేశ్, మరో ఇద్దరు యువకులు బోడ చందు, దేవేందర్ కలిసి కిషన్‌పై దాడికి పాల్పడ్డారు. అందరూ కలిసి కిషన్‌ను తీవ్రంగా కొట్టడంతో అతను అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. తీవ్ర గాయాలపాలైన కిషన్‌ను అతని తల్లి సాంకి మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే కిషన్ ప్రాణాలు కోల్పోయాడు.ఈ ఘటనపై మృతుడు కిషన్ తల్లి సాంకి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కిషన్ భార్య కావ్య, కుమార్తెలు రమ్య, పల్లవి, పల్లవి ప్రియుడు భూక్య సురేశ్‌తో పాటు దాడిలో పాల్గొన్న బోడ చందు, దేవేందర్‌లపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కుటుంబ కలహాలు, ముఖ్యంగా ప్రేమ వ్యవహారాలు ఇంతటి దారుణానికి దారితీయడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# మంచినీటి వాటర్ ప్లాంట్స్ ప్రారంభించిన వీసి

**దాతలను అభినందించిన కేయూ వీసి, రిజిస్ట్రార్**



**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ విశ్వవిద్యాలయ హాస్టల్ విద్యార్థుల సౌకర్యార్థం వివిధ వసతి గృహాలలో పరిశుభ్రమైన మంచినీటి సరఫరాలో భాగంగా క్యాంపస్ లోని కాలేజీ హాస్టల్ లో ఆర్.ఓ ప్లాంట్ యూనిట్స్ ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఇంజనీరింగ్ కాలేజీ హాస్టల్ లో ఆర్.ఓ ప్లాంట్ గంటకు 200 లీటర్ల సామర్థ్యంతో మంచి నీటి ని అందిస్తాయి అని, పద్మాక్షి మహిళా హాస్టల్ ఆర్.ఓ ప్లాంట్ గంటకు 500 లీటర్ల సామర్థ్యం తో మంచి నీటిని అందిస్తాయి అని, సుబేదారి లోని న్యాయ కళాశాల హాస్టల్ లో ఆర్.ఓ ప్లాంట్ గంటకు 200 లీటర్ల సామర్థ్యంతో మంచి నీటిని అందిస్తాయి అని తెలిపారు. ఈ ఆర్.ఓ.ప్లాంట్ లను కాకతీయ విశ్వవిద్యాలయం, బాలవికాస్ సహయం తో సంయక్తంగా ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తో పాటు, బాలవికాస ఎగ్స్ క్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్, ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, ఆచార్య టి. సవితా జ్యోత్స్న, ఆచార్య ఆర్.మల్లికార్జున రెడ్డి, ఆచార్య ఎన్.వాసుదేవ రెడ్డి, డాక్టర్ సుజాత, డాక్టర్ నరేందర్, బి.సి.ఎం. రాజు, పలువురు కేర్టేకర్ లు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

**క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజం**
**జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ మంజూరు**
**రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**
**స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డి**





**ములుగు జిల్లా జై భీమ్ న్యూస్**

క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని, గెలుపొందిన క్రీడాకారులు ఉప్పొంగిపోకుండా క్రీడ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఓటమి చెందిన క్రీడాకారులు కృంగిపోకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని టాస్క్ సెంటర్ లో తాడ్వాయి, రంగాపూర్, ఏటూరు నాగారం, మంగపేట, లక్ష్మీపురం, జవహర్ నగర్, చిన్న గుంటూరు పల్లి, బండారుపల్లి జట్ల క్రీడాకారులకు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి క్రికెట్ కిట్లను, హ్యాండ్ బాల్ స్టేట్ లెవెల్ మెడల్స్ విన్నెర్స్ రాధిక ఇమ్రాన్ వాసు, రెజ్లింగ్ క్రీడాకారులకు సమ్మర్ కోచింగ్ సర్టిఫికెట్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులు తమలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలుగులోకి తేవాలని, ప్రతి వేసవి కాలంలో క్రీడలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. ప్రతి విద్యార్థికి క్రీడలు ఎదగడానికి తోడుపడతాయని, క్రీడల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్య కరంగా ఉంటారని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజు నడక, పరుగు వ్యాయామం చేయాలని, ఎండకు ఎండి వానకు తడిసిన వారే ఆరోగ్యకరంగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డి తెలంగాణ గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ములుగు జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ మంజూరు చేశారని అన్నారు. మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారి ప్రతిభకు ప్రోత్సాహం కల్పించాలన్న ఆశయంతో..పల్లెల నుంచి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జూలైలో సిఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించుటకు రంగం సిద్ధమవుతోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ సర్దార్ సింగ్, జూనియర్ అసిస్టెంట్ లావణ్య కుమారి,కోచ్ పైడిమల్ల సందీప్, రెజ్లింగ్ కోచ్ సతీష్, హ్యాండ్ బాల్ కోచ్ కుమార్, సైక్లింగ్ కోచ్ శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో రెండోదశకు అనుమతించండి

**హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యకు ఇదే పరిష్కారం**
**76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 డిపిఆర్ అందించాం**
**కేంద్రమంత్రి ఖట్టర్‌తో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి వినతి**
**బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తోనూ చర్చలు**

**న్యూఢిల్లీ,జూన్19(జై భీమ్ న్యూస్):**

మెట్రో రెండోదశకు వెంటనే అనుమతులు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఢిల్లీలో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో ఆయన నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమావేశం అయ్యారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 అవసరం ఎంతో ఉందని కేంద్ర మంత్రికి దృష్టికి తీసుకెళ్లారు సీఎం. రూ.24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. మెట్రో ఫేజ్-2 సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా కొనసాగడంతో పాటు రహదారులపై రద్దీ కూడా తగ్గుతుందని వెల్లడించారు. అలాగే, సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర మంత్రి ఖట్టర్ కు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చినట్లు గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-ఎఎ ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపి జితేందర్ రెడ్డి, మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ భేటీ అయ్యారు. గంటపాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ 2వ వార్షికోత్సవం సందర్భంగా ఆవిష్కరించే 'తెలంగాణ రైజింగ్ 2027' కార్యక్రమం వివరాలను సీఎం టోనీ బ్లెయిర్‌కు అందించారు. రైతులు, యువత, మహిళలు ఇలా అన్ని వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి, మానవ అభివృద్ధి సూచికల మెరుగుదలకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. కోర్ అర్బన్, పెరి-అర్బన్, గ్రామీణ మండలలాతో మైక్రోప్లానింగ్‌కి సంబంధించిన విషయాలను టోనీతో పంచుకున్నారు. అనంతరం టోనీ బ్లెయిర్ మాట్లాడుతూ.. అభివృద్ధి అజెండా స్థిరత్వ సూత్రాల ద్వారానే సాధించవచ్చున్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి అంశాలపై టోనీ ÷-లబెయిర్ ప్రత్యేక ఆసక్తి కనబరిచారని సీఎం కార్యాలయం పేర్కొంది. తెలంగాణ రైజింగ్ విజన్ డెవలప్‌మెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం, టోనీ ÷-లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు ప్రకటించింది.



# రౌడీ మూకలను ఏకం చేసే పనిలో జగన్

**భయపెట్టి రాజకీయాలు చేయాలని చూస్తున్నారు**
**జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి పయ్యావుల కేశవ్**


**అమరావతి,జూన్19(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో రాడీలను ఏకంచేసి ప్రజల్ని భయపెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. రౌడీలను ప్రోత్సహించేలా జగన్ కార్యక్రమాలు ఉన్నాయని పయ్యావుల కేశవ్.. తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.రాష్ట్రంలో రౌడీలను తన వెనక నడవమని జగన్ చెప్తున్నారని.. జగన్ ఎప్పుడూ భయపెట్టి రాజకీయం చెయ్యాలని అనుకుంటారని పయ్యావుల చెప్పారు. 'అధికారంలో ఉన్నప్పుడు హౌస్ అరెస్టలు చేశారు. అధికారం పోయాక రౌడీలను ఏకం చేస్తున్నారు. రాజును రాజ్యం నుంచి తరిమేస్తే చాణుక్యుడు బందిపోటులను ఏకం చెయ్యి అని సలహా ఇస్తాడు.. ఇప్పుడు అదే సలహాను జగన్ ఫాలో అవుతున్నారు. గంజాయి, బ్లేడ్ బాచ్‌లను జగన్ ప్రోత్సాహిస్తున్నారు. రాజారెడ్డి రాజ్యాంగం అని ప్లెక్సీలు కట్టి, రప్పా..రప్పా నరుకుతాం అంటున్నారు.' అని కేశవ్ తూర్పారబట్టారు. వైఎస్ జగన్ పల్నాడు పర్యటనలో తలెత్తిన పరిణామాలపై మంత్రి పయ్యావుల అమరావతిలో మీడియాతో మాట్లాడారు. జగన్ కోసం వైసీపీ నేతలు, వాళ్లు తయారు చేసిన రౌడీలు పెట్టిన కటౌట్లు ప్రజల్ని భయపెట్టేలా ఉన్నాయన్నారు. నక్సలైట్లను చూసి కలబడి నిలబడిన నాయకుడు చంద్రబాబైతే, రౌడీలను సమీకరించి, కొత్త రౌడీలను తయారు చేసి రాష్టాన్ని, రాష్ట్ర ప్రజల్ని భయపెట్టాలనుకునే వ్యక్తి జగన్ అని పయ్యావుల అన్నారు. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఇప్పుడు పరామర్శనా? పరామర్శ పర్యటనలో ఇద్దరు చనిపోతే పరామర్శించలేదే అని పయ్యావుల నిలదీశారు. సొంత బాబాయి కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదని కూడా పయ్యావుల చురకలంటించారు. అరాచక పాలనను ప్రజలు రప్పా రప్పా నరికి ఏడాది అయిందన్న కేశవ్.. 'రప్పా.. రప్పా నరుకుతారట'.!, 'కు.. చెక్కేస్తాం'.. 'తొక్కుకుంటూ పోతాం'.. 'అంతు చూస్తాం..' 'నరుకుతాం నా కొడకల్లారా...' అంటోన్న ఉన్మాదులని నిస్సిగ్గుగా సమర్థించుకుంటున్న జగన్ రెడ్డి, వీటి గురించి ఏమి చెప్తావ్ ? ఇవి కూడా సినిమా డైలాగులు అంటావా ? లేదా మేము ఇలాగే మాట్లాడుకుంటాం తప్పేముంది అంటావా ? అంటూ కేశవ్.. వైఎస్ జగన్‌ను సూటిగా ప్రశ్నించారు.

# పార్టీ అగ్రనేతలతో అభిప్రాయ భేదాలు నిజమే

**పార్టీ వేదికపైనే వాటి గురించి మాట్లాడుతా**
**విదేశీ పర్యటనపైనే ప్రధాని మోడీతో చర్చించాం**
**లాడెన్ విషయం మరచి పాక్‌తో అంటకాగుతున్న అమెరికా**
**మీడియాతో కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ సంభాషణ**

**తిరువనంతపురం,జూన్19(జై భీమ్ న్యూస్):**



కాంగ్రెస్ అగ్రనాయకత్వంలో కొందరితో తనకు భిన్నాభిప్రాయాలు ఉన్న మాట వాస్తవమేనని ఆ పార్టీ సీనియర్ నేత శశి థరూర్ అంగీకరించారు. అయితే, వాటిని పార్టీ అంతర్గత సమావేశంలోనే చర్చిస్తానని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటైన ఓ అఖిలపక్ష బృందానికి నాయకత్వం వహించిన థరూర్.. ప్రధాని మోదీని కలిసిన సందర్భంలో పర్యటన గురించి తప్ప వేరే విషయాలేవీ చర్చించలేదని స్పష్టం చేశారు. పార్టీతో తనకు కొన్ని అభిప్రాయ భేదాలు ఉన్నాయని అంగీకరించారు. అయితే, కాంగ్రెస్ పార్టీ నుండి ఎవరైనా తనను సంప్రదించినప్పుడు ఈ విభేదాలను ప్రైవేట్‌గా చర్చిస్తానని థరూర్ అన్నారు. 'నేను గత 16 సంవత్సరాలుగా కాంగ్రెస్‌లో పనిచేస్తున్నాను. పార్టీతో కొన్ని అభిప్రాయ భేదాలు ఉన్నాయి.. నేను వాటిని పార్టీ లోపల చర్చిస్తాను. ఈ రోజు దాని గురించి మాట్లాడాలనుకోవడం లేదు. నేను కలుసుకుని మాట్లాడాలి, సమయం రావాలి, అప్పుడు దాని గురించి చర్చిస్తాను.' అని ఎంపీ థరూర్ తిరువనంతపురం లో మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఇలా ఉండగా, ఈ నెల ప్రారంభంలో భారత ప్రభుత్వం తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ ఔట్ రీచ్ కార్యక్రమంలో శశిథరూర్ చురుగ్గా పాల్గొన్న సంగతి తెలిసిందే. అఖిలపక్ష ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తూ విదేశాలలో పహల్గాం దాడి, తర్వాత ఆపరేషన్ సిందూర్ తదితర పరిణామాల్ని.. ఉగ్రవాదంపై భారత స్టాండ్‌ను ప్రపంచానికి చాటి చెప్పారు శశిథరూర్. పలు దేశాల్లో పర్యటించి భారతదేశం మీద పాకిస్థాన్ చేస్తున్న పన్నాగాల్ని, కుట్రల్ని, భారత్ పడుతున్న ఇబ్బందుల్ని ప్రపంచానికి చాటి చెప్పే ప్రయత్నం చేశారు. కాగా, జూన్ 10న, శశి థరూర్ ప్రధాని మోదీతో తన సమావేశాన్ని 'మంచి, ఉల్లాసమైన అనధికారిక' భేటీగా అభివర్ణించిన సంగతి తెలిసిందే. ప్రధానమంత్రి మోదీ న్యూఢిల్లీలోని తన నివాసం 7 లోక్ కళ్యాణ్ మార్గ్‌లో ఆపరేషన్ సిందూర్ ఔట్ రీచ్ అఖిలపక్ష ప్రతినిధుల సభ్యులను కలిసిన అనంతరం శశి ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఇలా మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి శశిథరూర్ ఏకపక్షంగా మద్దతునిస్తూ అనేక ఎ÷-లాట్ ఫాంలలో మోదీ సర్కారుకి పూర్తి అనుకూలంగా మాట్లాడటం కాంగ్రెస్ నేతలకు మింగుడు పడడంలేదు. కొంతమంది కాంగ్రెస్ నాయకులైతే, శశిథరూర్‌ను భారతీయ జనతా పార్టీకి అధికార 'సూపర్ ప్రతినిధి' అని కూడా ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్‌తో విభేదాలు ఉన్నాయా అని విలేకరులు తాజాగా శశిథరూర్‌ని ప్రశ్నించారు. ఇక్కడ అసెంబ్లీ ఉప ఎన్నికలో ఓటింగ్ కొనసాగుతున్నందున ఇప్పుడు దాని గురించి మాట్లాడటం ఇష్టం లేదని థరూర్ మీడియాతో అన్నారు. 'పోలింగ్ కొనసాగుతున్నందున ఆ సమస్యల గురించి మాట్లాడటానికి ఇది సమయం కాదు, అక్కడ నా స్నేహితుడు గెలవాలని కోరుకుంటున్నాను.' అని శశిథరూర్ స్పష్టం చేశారు. అంతేకాదు, 'ప్రధానితో తాజా చర్చ.. ఎంపీల ప్రతినిధి బృందానికి సంబంధించిన విషయాలపై మాత్రమే జరిగిందని.. దేశానికి ఏదైనా సమస్య తలెత్తినప్పుడు, దేశంతో నిలబడటం మా బాధ్యత. దేశానికి నా సేవ అవసరమైనప్పుడు, నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని కూడా అని థరూర్ తేల్చి చెప్పేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్‌కు డొనాల్డ్ ట్రంప్ విందు ఇవ్వడంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం కల్పించడంలో పాక్ పాత్రను అమెరికా మరచిపోకూడదన్నారు. 'వరల్డ్ ట్రేడ్ సెంటర్ దాడిలో ప్రధాన సూత్రధారి ఒసామా బిన్ లాడెన్ ఎపిసోడ్‌ను పాక్ బృందాన్ని కలిసిన కొంతమంది చట్టసభ సభ్యులు మరచిపోయినప్పటికీ అమెరికా ప్రజలు మాత్రం అంత తొందరగా మరచిపోలేరు. ఇటువంటి వ్యక్తి దొరికేవరకు.. ఓ ఆర్మీ క్యాంపు దగ్గర పాక్ దాచిపెట్టిన విషయాన్ని అమెరికన్లు అంత తొందరగా మరచిపోరు' అని శశిథరూర్ పేర్కొన్నారు. ఉగ్రవాదులకు శిక్షణాపరంగా, ఆర్థికంగా మద్దతు ఇవ్వకూడదనే విషయాన్ని పాకిస్థాన్‌కు అమెరికా అధ్యక్షుడు ఈ సందర్భంగా హెచ్చరించి ఉంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు.

# రాజకీయాల్లో నేరస్థులను ప్రోత్సహిస్తారా

**రౌడీలు, గూండాలకు విగ్రహాలు పెడతారా**
**యోగాను డైవర్ట్ చేయడానికి ఇంత రౌడీయిజమా**
**నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి**
**చట్టం తనపని తాను చేసుకు పోతుంది**
**మేము ఎక్కడా జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదు**
**రఫ్ఫా రఫ్ఫా అంటూ రౌడీయిజం చేస్తామంటే చూస్తూ ఊరుకోవాలా**
**జగన్ తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు నాయుడు**

**అమరావతి,జూన్19(జై భీమ్ న్యూస్):**

ఓ వైపు యోగా జరుగుతుంటే.. మరోవైపు వైసీపీ శ్రేణులు రప్పా రప్పా అంటున్నారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. చంపండి.. నరకండి.. అని ఎవరైనా అంటారా అని ప్రశ్నించారు. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడతారా అని నిలదీశారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సత్తెనపల్లి పర్యటన సందర్భంగా అల్లర్లు చోటు చేసుకున్న ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. గురువారం సచివాలయంలో సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఇరుకు వీధుల్లో మీటింగ్‌లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెడతారా అని సీఎం చంద్రబాబు అడిగారు. హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపుతారా అని ఫైర్ అయ్యారు. ఏపీలో ఎప్పుడైనా ఇలాంటి పోకడలు చూశారా అని ప్రశ్నించారు. నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. తాము ఎవరినీ టార్గెట్ చేయడం లేదు.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. రౌడీయిజం చేసేవారిని, చట్టాన్ని ఉల్లంఘించేవారిని వదిలేయాలా అని నిలదీశారు. ఒక్కసారి ఉన్మాదులుగా మారితే వారిని మార్చగలమా అన్నారు. భవిష్యత్‌ను తీర్చిదిద్దే నాయకుల గురించి ప్రజలు ఆలోచించాలని కోరారు సీఎం చంద్రబాబు. 'కొందరికి క్రైమ్ కూడా అలవాటు అయిపోయింది. అంతా యోగా చేస్తే పబ్లిక్ అటెన్షన్ డైవర్ట్ చేయాలని ఇలాంటివి చేస్తున్నారు. ఇప్పుడు రఫ్ఫా రఫ్ఫా అంటున్నారు. గంగమ్మ జాతరలో పొట్టేలు నరికినట్లుగా నరికేస్తాం అంటున్నారు. ఒకప్పుడు చెడ్డ లక్షణాలు ఉన్న వ్యక్తిని రాజకీయాల్లో దూరం పెట్టేవారు. ఇప్పుడు వారినే వెనకేసుకుని తిరుగుతున్నారు. మేము ఎప్పుడైనా పోలీసులు వద్దంటే నిబంధనలకు విరుద్ధంగా వెళ్లామా. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్, అత్యాచారాలు చేసే వారికి విగ్రహాలు పెడుతున్నారు. ఏపీలో గంజాయి చాలా వరకు కంట్రోల్ చేశాం. గంజాయి, డ్రగ్స్ అరికట్టడానికి ఈగల్ టీం ఏర్పాటు చేశాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'గత జగన్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అరాచకాలు జరిగాయి. తాను చేసిందే చట్టం అంటే ఎలా కుదురుతుంది. మీరు మారాలి.. లేకుంటే ప్రజలు మార్చాలి. వైసీపీ నేతలు సమాజానికే పెద్ద సమస్యగా మారిపోయారు. అన్ని నేరాల్లో వాళ్లే ఉంటున్నారు.. మళ్లీ రాజకీయం చేస్తున్నారు. ప్రశాంతంగా ఉండే కుప్పంలో అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. తప్పుడు పనులతో అతలాకుతలం చేస్తామంటే సరికాదు. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తికి ఇప్పుడు పరామర్శా. వైసీపీ హయాంలోనే నాగమల్లేశ్వరరావు చనిపోయాడు. వైసీపీ నేతల వాహనం ఢీకొని చనిపోతే పట్టించుకోరా. రౌడీయిజం చేయాలని అందరినీ ప్రోత్సహిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు. 'ఏపీ మొత్తం ఒక మంచి పని చేస్తే వైసీపీ నేతలు మాత్రం నేరాలకు పాల్పడుతున్నారు. నేరస్థుల మెంటాలిటీ అలానే ఉంటుంది. ఇష్టానుసారం వ్యవహరిస్తే చట్టం ఊరుకోదు. విచిత్రమైన మనస్తత్వం ఉన్నవాళ్లు అలా మాట్లాడుతారు. ఆయన చేసిన పనులను చూసి జనం ఆ తీర్పు ఇచ్చారు. జగన్‌కు సత్తెనపల్లి పర్యటన నిమిత్తం 3 కార్లు, 100 మంది జనానికి మాత్రమే ఏపీ పోలీసులు అనుమతి ఇచ్చారు. అంతకంటే ఎక్కువమంది ఎలా వెళ్తారు. మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాకు అనుమతులు ఇచ్చారా. 2029లో ఎన్నికలు ఉంటాయి.. ఇప్పుడు నీ వెంట వచ్చిన జనాన్ని చూసి మేము ఎందుకు భయపడతాం. అప్పటికీ నీ ఆటలు ఎలా సాగుతాయనేది చూస్తాం. మీ భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుడి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రాష్ట్ర నాయకుడిని ఎన్నుకునేట ప్పుడు ఎంత జాగ్రత్తగా ఉండాలి. ప్రజలు అడిగితే మేము సమాధానం చెబుతాం. కానీ మా నేతలను వైసీపీ శ్రేణులు నిలదీస్తే తాట తీస్తాను .. ఇందులో సందేహం లేదు. నీ వాహనాలు ఢీ కొట్టి ఒకరు చనిపోతే ఎందుకు పరామర్శించవు. బెట్టింగ్ ప్రాణానికి ఉన్న విలువ నీ వాహనం ఢీకొట్టి చనిపోయిన వారి ప్రాణానికి లేదా. నన్ను, వైజాగ్, తిరుపతిలో ఆపితే నేను దౌర్జన్యం చేశానా. 40 వేల మందిని పొదిలిలో ఎందుకు పోగేశావ్. నువ్వు పొగాకు వేలం కేంద్రానికి 40 వేల మందిని ఎలా తీసుకెళ్తావు. కుప్పంలో జరిగిన సంఘటనకు నేను సిగ్గు పడుతున్నాను. శాంతి భద్రతలు ప్రభుత్వానికి చాలా ముఖ్యం. చంపడం కూడా సినిమాల్లో చూపిస్తారు... వాటిని చూసి నేను బయట చంపుతానంటే ఎలా అని' సీఎం చంద్రబాబు ప్రశ్నించారు.

# ఎన్నికల మేనిఫెస్టోపై చర్చిద్దాం రండి

**విశాఖపట్టణం,జూన్19(జై భీమ్ న్యూస్):**

ఎన్నికల మేనిఫెస్టోపై దమ్ము, ధైర్యం ఉంటే చర్చకు రావాలని మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సవాల్ విసిరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటికే 80శాతం పైగా తాము అమలు చేశామని, 80 శాతం హామీలను నెరవేర్చలేదని నిరూపిస్తే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని అన్నారు. జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసినా... కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. అయితే, వైసీపీ నాయకులు తప్పుడు పనులు చేస్తున్నారు కాబట్టే రెడ్ బుక్ అంటే భయపడుతున్నారని గంటా శ్రీనివాసరావు కామెంట్స్ చేశారు. జగన్ వ్యవహార శైలి, భాష ఇంకా ఏ మాత్రం మారలేదని, గంగమ్మ జాతర లాంటి డైలాగ్స్ కొడితే.. జగన్ పార్టీ 11 స్థానాలు నుంచి సింగిల్ డిజిట్‌కి పడిపోతుందని అన్నారు. వైసీపీ మునిగిపోయిన పడవ అని ఎద్దేవా చేశారు. ఈ క్రమంలోనే ఋషికొండ భవనాలపై త్వరంలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. యోగ లాంటి మంచి కార్యక్రమాల్లో జగన్ పాల్గొనడని, కూటమి విజయోత్సవాలు అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన వలన వాయిదా పడిందని వివరించారు. ఈ విజయోత్సవాలు ఈ నెల 23న నిర్వహించాలని అనుకుంటున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంపై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని, ఇది కచ్చితంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అవుతుందని భావిస్తున్నామన్నారు. యోగా నిత్య జీవితంలో భాగం కావాలని సూచించారు. నిత్యం యోగా చేస్తే చాలా వరకు ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని, చరిత్రాత్మక ఘట్టానికి విశాఖ వేదిక అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర కేబినెట్, అధికార యంత్రాంగం విశాఖలో ఉండి యోగ దినోత్సవం ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. యోగ దినోత్సవ వేడుకలలో లక్షలాదిమంది మంది భాగస్వామ్యం అవుతున్నారని, సచివాలయాన్ని యూనిట్ గా తీసుకొని రవాణా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. యోగ దినోత్సవ వేడుకలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని కోరారు.

# భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు

**వాషింగ్టన్,జూన్19(జై భీమ్ న్యూస్):**

భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చింది తానేనంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే పాట పాడిన ట్రంప్ నాలుక మడతేశారు. తూచ్ నేను కాదంటూ ప్రకటించారు. ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన భారత ప్రధాని మోదీ ఈ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేదీ లేదని తేల్చిచెప్పారు. ఈ క్రమంలో దీనిపై మరోసారి మాట్లాడిన ట్రంప్.. ఎట్టకేలకు వాస్తవాన్ని అంగీకరించారు. ఇందులో తన జోక్యమేమీ లేదని.. భారత్-పాక్ దేశాలే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ విందు ఇచ్చిన అనంతరం ఓవల్ ఆఫీసులో వీరిద్దరూ మీడియా ముందుకువచ్చారు. ఈసందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. 'చాలా తెలివైన ఇద్దరు వ్యక్తులు యుద్ధాన్ని కొనసాగించకూడదని నిర్ణయించారు. లేదంటే ఆ పరిస్థితులు అణుయుద్ధానికి దారితీసేవే. ఆ రెండూ అణుశక్తి కలిగిన దేశాలు. అందుకే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని పేర్కొన్నారు. అంతేగాక.. భారత్, పాకిస్థాన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందాలపై తాము పనిచేస్తున్నట్లు వెల్లడించారు. భారత్, పాకిస్థాన్ మధ్య గత నెలలో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేమీ లేదని మోదీ తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల సైన్యం చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని, మధ్యవర్తి ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాను స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకే ఫోన్‌లో చెప్పానని మోదీ తెలిపారు. తమ వ్యవహారాల్లో ఇతరుల జోక్యాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు. మోదీతో ఫోన్‌లో చర్చల అనంతరం కూడా ట్రంప్ తొలుత పాత పాటే పాడారు. 'మంచిది. నేను యుద్ధాన్ని ఆపా. పాకిస్థాన్‌పై నాకు ప్రేమ ఉంది. మోదీ అత్యద్భుత వ్యక్తి అని భావిస్తున్నా' అని పేర్కొన్నారు. ఆ తర్వాత 24 గంటలు గడవకముందే అమెరికా అధ్యక్షుడు దీనిపై వెనక్కి తగ్గడం గమనార్హం.




## నేడు కుబేర మూవీ విడుదల

**ఎపిలో టిక్కెట్ల పెంపుపకు అనుమతి**

నాగార్జున, ధనుష్, రష్మిక కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'కుబేర' శేఖర్ కమ్ముల దర్శకుడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 20న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో రూ.75 వరకూ పెంచుకునే వెసులుబాటు కల్పించింది. సినిమా విడుదలైన తేదీ నుంచి 10 రోజుల పాటు ఈ ధరలు అమల్లో ఉండనున్నాయి. మరోవైపు తెలంగాణలో మాత్రం టికెట్ ధరల విషయంలో ఎలాంటి మార్పు లేదు. ఈ విషయమై చిత్ర బృందం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోలేదని సమాచారం. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో టికెట్ ధరలు యథాతథంగా ఉండనున్నాయి. ఇక 'కుబేర' మూవీ రన్‌టైమ్ అందరినీ ఆశ్చర్య పరుస్తోంది. సెన్సార్‌బోర్డు ఈ మూవీకి యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. బోర్డు సూచనల మేరకు మార్పు చేర్పులు చేసిన తర్వాత 182 నిమిషాల 38 సెకన్ల నిడివితో 'కుబేర' థియేటర్స్‌లో విడుదల కానుంది. అంటే 3 గంటల 2 నిమిషాలకు పైనే మూవీ రన్‌టైమ్ ఉండటం గమనార్హం. ఇప్పటివరకూ అగ్ర కథానాయకులు, భారీ విజువల్ ఎఫెక్ట్స్ కలిగిన చిత్రాలు మాత్రమే 3 గంటలకు పైన ఉన్నాయి. సోషల్ డ్రామా ఈ స్థాయిలో రన్‌టైమ్ కలిగి ఉండటం సినిమా కంటెంట్‌పై టీమ్‌కు ఉన్న నమ్మకాన్ని చెప్పకనే చెబుతోంది. మూడు గంటల పాటు శేఖర్ కమ్ముల ఏం చెప్పబోతున్నారా? అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అలాగే తెలుగు, తమిళ వెర్షన్ రన్‌టైమ్‌లో స్వల్ప మార్పు ఉంది. తెలుగులో ఒక నిమిషం నిడివి తక్కువతో థియేటర్‌లో ప్రదర్శితం కానుంది. ఈ విషయాన్ని స్వయంగా దర్శకుడు శేఖర్ కమ్ముల వెల్లడించారు. సాంకేతికంగా ఏర్పడిన సమస్య కారణంగా అలా కట్ చేయాల్సి వచ్చిందని, ఈ మార్పు కథపరంగా ఎలాంటి ప్రభావం చూపదని తెలిపారు.

## నేరుగా ఓటిటిలోకి ఉప్పుకప్పురంబు

ఇండస్ట్రీలో కొన్ని కలయికలను అసలు ఎవరూ ఊహించలేం. అలాంటి కలయికల్లో ఒకటి సుహాస్, కీర్తి సురేష్ . వీరిద్దరి కాంబోలో 'ఉప్పు కప్పురంబు' అనే సినిమా తెరకెక్కిన్న సంగతి తెలిసిందే. అని. ఐ. వి శశి దర్శకత్వంలో ఈ సినిమాకు వసంత్ మరళీ కృష్ణ కథ అందించగా, ఎల్లనార్ ఫిల్మ్స్ ప్రై. లి బ్యానర్ పై రాధికా లావు నిర్మిస్తున్నారు. 90ల బ్యాక్ డ్రాప్ లో రూపొందిన ఈ సినిమాలో సెటైర్, కామెడీతో పాటూ ఓ సామాజిక సమస్య గురించి కూడా ప్రస్తావించినట్టు మేకర్స్ తెలిపారు. ఈ సినిమా ఆహ్లాదకరంగా, సెటైరికల్ గా ఉంటూనే ఆడియన్స్ ను ఎంతో ఆలోచింపచేసేదిగా ఉండనుందట.కాగా ఈ చిత్రం థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలో రిలీజ్ కానుంది. ఇప్పటికే ఓటీటీ రిలీజ్ డేట్‌ను కూడా అనౌన్స్ చేశారు మేకర్స్ .. 'ఉప్పు కప్పురంబు' సినిమా జులై 4 నుంచి ప్రపంచ వ్యాప్తంగా 240కు పైగా దేశాల్లో ప్రైమ్ వీడియోలో స్పెషల్ గా ప్రీమియర్ కానున్నట్టు తెలిపారు. తెలుగులో రిలీజ్ కానున్న ఈ సినిమా తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో డబ్బింగ్ తో అందుబాటులోకి రానుంది. అయితే ఇప్పటికే టీజర్ ఆకట్టుకోగా.. తాజాగా ఈ మూవీ ట్రైలర్ కూడా రిలీజ్ చేశారు. కాగా ట్రైలర్ గనుక పరిశీలిస్తే.. ఊరి స్మశానంలో ఇంకా కేవలం నలుగురికి మాత్రమో చోటు ఉంటుంది. ఊరి పెద్దగా అధికారంలోకి వచ్చిన కీర్తి సురేష్ దాని ఎలా సాల్వ్ చేసింది? అనేది స్టోరి. కాగా విలేజ్ డ్రాప్ లో పూర్తి ఎంటర్ ట్రైనింగ్ మూవీ గా వస్తున్న ఈ మూవీలో కీర్తి లుక్ మొత్తం మార్చేసింది. చాలా రోజులకు బాబుమోహన్ మంచి కం బ్యాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది. సుహాస్ కూడా మంచి కామెడీ టైమింగ్ తో ఆకట్టుకున్నారు. టోటల్ గా ట్రైలర్ మాత్రం కాస్త కన్ఫ్యూజన్ గాను ఇటు ఎంట్టంల్గ÷నింగ్ గాను ఆకట్టుకుంది.






## 21న కన్నప్ప ప్రీ రిలీజ్ ఈవెంట్

**ప్రభాస్ వస్తాడా అన్నదే ప్రశ్న**

మంచు విష్ణు హీరోగా, ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పౌరాణిక చిత్రం 'కన్నప్ప'. జూన్ 27న విడుదల కాబోతున్న ఈ భారీ చిత్రంలో పలువురు స్టార్ అందరు భాగం అవుతున్నారు. కానీ ప్రేక్షకులను థియేటర్లకు రపించేది మాత్రం ప్రభాస్ ఒక్కరే అన్నది ఇండస్ట్రీలో స్పష్టంగా వినిపిస్తున్న మాట. ఈ విషయాన్ని విష్ణు కూడా బాగా తెలుసుకున్నారు. అందుకే సినిమా ట్రైలర్‌లో ప్రభాస్‌కి ఎక్కువ స్క్రీన్ స్పేస్ ఇచ్చేలా ప్లాన్ చేశారు. ఈ చిత్రంలో ప్రభాస్ పాత్ర సుమారు అరగంట పాటు ఉండనుందని, ఇది తన కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచే సినిమా అవుతుందని ప్రభాస్ కూడా ఇప్పటికే పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. అయితే తాజాగా ఈ మూవీ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు సంబందించిన వార్త వైరల్ అవుతుంది. జూన్ 21న హైదరాబాద్‌లో సాయంత్రం 6 గంటలకు ఈ ప్రీ-రిలీజ్ వేడుక ఘనంగా జరగనుంది. ఇందులో నటించిన స్టార్ అందరితో పాటు మిగతా టీమ్ మొత్తం హాజరు కానుంది. కానీ ప్రభాస్ హాజరవుతాడా? అన్నది పెద్ద ప్రశ్నగా మారింది. ఇక ప్రభాస్ కూడా హాజరైతే ఈ ఈవెంట్‌కి మరింత జోష్ వస్తుందని అందరూ ఆశిస్తున్నారు. ఇప్పటికే మోహన్ బాబు వ్యక్తిగతంగా ఫోన్ చేసి ప్రభాస్‌ను ఆహ్వానించాడట. మరి చూదాం డార్లింగ్ వస్తారో రారో..

## రైతు కూడబెట్టిన 2లక్షల బుగ్గిపై ప్రస్తావన

**కుబేర ప్రమోషన్లలో శేఖర్ కమ్ముల**




శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం కుబేర. తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. పాన్ ఇండియా వైడ్‌గా ఈ చిత్రం జూన్ 20న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు దర్శకుడు శేఖర్ కమ్ముల. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన 2021లో జరిగిన ఒక సంఘటన గురించి పంచుకున్నాడు. కూతురి పెళ్లి కోసం ఒక రైతు 2 లక్షలు దాచుకోగా.. ఆ డబ్బు మంటల్లో కాలిపోతే శేఖర్ కమ్ముల అతడికి ఆర్థిక సహాయాన్ని అందించాడు. విషయం గురించి తాజాగా మాట్లాడుతూ.. కూతురి పెళ్లి కోసం ఓ రైతు దాచుకున్న డబ్బు కాలిపోయిందని తెలిసి నా కళ్లల్లో నీళ్ళు తిరిగాయి. ఎంతో కష్టపడి సంపాదించిన ఆ డబ్బు అలా కాలిపోవడం నన్ను తీవ్రంగా కలిచివేసింది. బాగా డబ్బున్నవాడికి నోట్ల కట్టలు మంటల్లో కాలిపోతే కేవలం బాధేస్తుంది, అలాంటిది ఒక పేద రైతు కష్టపడి సంపాదించిన డబ్బు అలా కాలిపోతే అతడి బాధేంటే అర్థం చేసుకోనవసరం లేదు. అతడి కష్టం ఇలా వృథా అవ్వడం నా మనసును బాగా కదిలించింది. అందుకే ఆ రైతుకు నా వంతు సహాయంగా రూ.2లక్షలు పంపించాను. అంటూ శేఖర్ చెప్పుకోచ్చాడు. అసలు ఏం జరిగిందంటే.. 2021లో సూర్యాపేట జిల్లా, మునగాల మండలం, నేలమర్రికి చెందిన కప్పల లక్ష్మయ్య అనే రైతు పూరిల్లు అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. ఈ ఘటనలో ఆయన తన కూతురు పెళ్లి కోసం బీరువాలో దాచుకున్న 2 లక్షల రూపాయల నగదు మంటల్లో కాలిపోయాయి. అయితే ఈ విషయం తెలుసుకున్న దర్శకుడు శేఖర్ కమ్ముల చలించిపోయారు. వెంటనే స్పందించి, లక్ష్మయ్య కుటుంబానికి అండగా నిలిచారు. నేరుగా రైతు బ్యాంక్ ఖాతాకు రూ. 2 లక్షల ఆర్థిక సహాయాన్ని పంపించారు. అంతేకాకుండా, లక్ష్మయ్య కుటుంబంతో స్వయంగా మాట్లాడి, అవసరమైతే మరింత సాయం చేస్తానని హామీ ఇచ్చారు. ముందుగా కూతురి పెళ్లిని మంచిగా, సంతోషంగా జరిపించాలని కోరారు.